జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 62 హైదరాబాద్, డిసెంబరు 27 మంగళవారం 2022 8 పేజీలు వెల : 5.00

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు...
# ఘన స్వాగతం పలికిన కేసీఆర్





హైదరాబాద్ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హకీంపేట ఎయిర్‌బేస్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన వారిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డితో పాటు ఆర్మీ, నేవీ అధికారులు ఉన్నారు. అనంతరం భారత సైనికుల గౌరవ వందనాన్ని ద్రౌపది ముర్ము స్వీకరించారు. శీతకాల విడిది కోసం ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. 5 రోజుల పాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ముర్ము బస చేయనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఇవాళ ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న రాష్ట్రపతి.. ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. అక్కడ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం హకీంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు.

**ఒక వేదికపై కేసీఆర్, బండి సంజయ్, కోమటిరెడ్డి**

హకీంపేట్ ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికే కార్యక్రమంలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఎప్పుడూ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకునే అధికార, విపక్ష నేతలు ఒకే వేదికపై కనిపించారు. విపక్ష నేతలను రాష్ట్రపతికి సీఎం కేసీఆర్ పరిచయం చేశారు. ద్రౌపది ముర్ముకు ప్రజాప్రతినిధులను పరిచయం చేసే కార్యక్రమంలో బీఆర్ఎస్ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో పాటు స్వాగతం పలికేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా హాజరయ్యారు. దీంతో.. వరుస క్రమంలో నేతలంతా వేదికపైకి వస్తూంటే.. వాళ్లను రాష్ట్రపతికి కేసీఆర్ పరిచయం చేయగా.. వాళ్లు ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతూ ముందుకు సాగారు.క్యూలో బీఆర్ఎస్ నేతల తర్వాత బండి సంజయ్ కూడా ఉన్నారు. (మిగతా 2లో..)

# భారత రాజ్యాంగంపై దాడి సరికాదు: ప్రొఫెసర్ కే నాగేశ్వర్



హైదరాబాద్ : భారత రాజ్యాంగంపై దాడి జరుగుతోందని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే నాగేశ్వర్ ధ్వజమెత్తారు. ఇవాళ దేశాన్ని పాలిస్తున్న వారు.. హిందీ కంపల్సరీ మాట్లాడాలని అనడం సరికాదు. కేంద్ర ప్రభుత్వం అన్న పదాన్ని కూడా నిషేధించాలి. యూనియన్ ప్రభుత్వం అని పిలవాలని సూచించారు. రాష్ట్రాల జాబితాలో ఉన్న అంశాల మీద చట్టాలు చేసి.. రాష్ట్రాల మీద రుద్దుతుందని దుయ్యబట్టారు.గవర్నర్ వ్యవస్థకు అధికారాలు లేవు.. బాధ్యతలు లేవన్నారు. మన గవర్నర్స్ రాజ్‌భవన్‌లో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్నది తెలంగాణ ప్రభుత్వాన్ని.. గవర్నర్‌ను కాదని స్పష్టం చేశారు. బహిరంగంగా గవర్నర్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వాల మీద దాడి చేస్తుందని ధ్వజమెత్తారు. కేంద్రం రాష్ట్రాలకు 41 శాతం నిధులు ఇస్తున్నామని చెబుతుంది.. ఇది పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు. కేవలం 21 శాతం నిధులు ఇస్తుందని తెలిపారు.011 జనాభా లెక్కలు తీసుకోని.. నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయి.. ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరుగుతాయి. తద్వారా కేంద్రంలోకి మళ్లీ ఉత్తరాది వారే అధికారంలోకి వస్తారని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల పై దాడి జరుగుతుంది.. ఇది మంచిది కాదని నాగేశ్వర్ పేర్కొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి హరీశ్‌రావు



గజ్వేల్: సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి హరీశ్‌రావు సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో కలియతిరిగి అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ రోగులతో ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.



## దుండగుల దాడిలో గాయపడ్డ చేర్యాల జెడ్పీటీసీ మల్లేశం మృతి

హైదరాబాద్: దుండగుల దాడిలో గాయపడ్డ సిద్దిపేట జిల్లా చేర్యాల జెడ్పీటీసీ మృతిచెందారు. సికింద్రాబాద్‌లోని యశోదా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారని డాక్టర్లు తెలిపారు. కాగా, సోమవారం ఉదయం జిల్లాలోని గుర్జకుంట వద్ద వాకింగ్ చేస్తుండగా మల్లేశంపై దుంగడులు గొడ్డళ్లు, కత్తులతో దాడి చేశారు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయాలవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు.కుటుంబ సభ్యులు ఆయనను సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువచ్చారు. అయితే చికిత్స పొందుతూ మల్లేశం మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యేల ఎర కేసు.. సిట్ నుంచి సీబీఐకి



హైదరాబాద్: ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు సిట్ నుంచి సీబీఐకి బదిలీ చేస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ విచారణ సందర్భంగా సిట్ తరపున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఈ దశలో కేసును సీబీఐకి బదిలీ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో సిట్ పురోగతి సాధించిందని, అందుకే సిట్ తోనే దర్యాప్తు కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. బీజేపీ నేతల తరపున రాంచందర్ రావు వాదనలు వినిపించారు. సిట్ దర్యాప్తులో సాంకేతిక అంశాలను విస్మరించారని ఆరోపించారు. రాజకీయ దురుద్దేశాలతోనే ఈ కేసు పెట్టారని, కేసుతో సంబంధంలేకపోయినా బీజేపీ పేరు ప్రస్తావించారని ఆయన కోర్టుకు విన్నవించారు.ఏకంగా ముఖ్యమంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసి విమర్శలు చేశారని వివరించారు. అసలు ఈ కేసులో ఏసీబీకి తప్ప సిట్ కు విచారణ జరిపే అధికారంలేదని రాంచందర్ రావు స్పష్టం చేశారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం అడ్వొకేట్ జనరల్ వాదనలను తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు సిట్ ఏమేరకు దర్యాప్తు చేసిందో, ఆ వివరాలన్నీ సీబీఐకి అందజేయాలని ఆదేశించింది.సంచలనం సృష్టించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును ఇప్పటిదాకా సిట్ చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, సిట్ దర్యాప్తుపై తమకు నమ్మకం లేదంటూ నిందితులతో పాటు, బీజేపీ నేతలు కూడా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది.

# మంత్రి నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డిలతో రేవంత్ ముచ్చట్లు



హైదరాబాద్ :రాజ్ భవన్ లో జరుగుతున్న ఎట్ హోం కార్యక్రమంలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. బీఆర్ఎస్ మంత్రులు నిరంజన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆప్యాయంగా నవ్వుతూ పలకరించారు. వీరి ముగ్గురు ఒకరినొకరు నవ్వులు చిందిస్తూ పలకరించుకున్నారు. మంత్రులు మల్లారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డిలు కూర్చున్న టేబుల్ దగ్గరకు వెళ్లి మరి రేవంత్ రెడ్డి పకలరించారు. నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డిలు కూడా రేవంత్ రెడ్డికి మర్యాద ఇచ్చారు. రేవంత్ రావడంతో కుర్చీలో నుంచి లేచి మరి అప్యాయంగా పలకరించారు. రాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన ఎట్ హోం కార్యక్రమంలో మంత్రుల వద్దకు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వెళ్లి మాట్లాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పుడూ ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకునే నేతలు ఇలా ఒకే వేదికపై కలుసుకుని సరదాగా మాట్లాడుకోవడం సోషల్ మీడియాలో సర్వత్రా చర్చ జరుగుతోంది.

# చైనా ఆర్మీ చొరబాట్లు హిమాలయన్ గోల్డ్ కోసమేనా ?



భారత్ కు చెందిన అరుణాచల్ ప్రదేశ్ పై చైనాకు ఎందుకంత గురి ? అక్రమంగా అరుణాచల్ లోకి చొరబడేందుకు డ్రాగన్ ఎందుకు బరితెగిస్తోంది ? భౌగోళిక, విదేశాంగ పరమైన కారణాల వల్లే చైనా అలా చేస్తోందనే సమాధానమే ఇప్పటివరకు వినిపించింది. తాజాగా ఇండో పసిఫిక్ సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ (ఐపీసీఎస్సీ) విడుదల చేసిన ఒక నివేదికలో ఆశ్చర్యపరిచే అంశాన్ని ప్రస్తావించారు. అరుణాచల్ పై చైనా అక్కసుకు ప్రధాన కారణం.. హిమాలయన్ వయాగ్రాగా పిలిచే 'హిమాలయన్ గోల్డ్' అని నివేదిక పేర్కొంది.

**బంగారం కంటే ఎక్కువ రేటు ?**

పుట్టగొడుగు రకానికి చెందిన కార్డిసెప్స్ ను గొంగళి పురుగు ఫంగస్ లేదా హిమాలయన్ గోల్డ్ అని పిలుస్తారు. దీనికి చైనాలో బంగారం కంటే ఎక్కువ రేటు ఉందని ఐపీసీఎస్సీ నివేదికలో ప్రస్తావించారు. దీని ప్రకారం.. హిమాలయన్ గోల్డ్ .. దాని పేరుకు తగ్గట్టుగానే ఇది భారత్ పరిధిలోని హిమాలయాలలో మాత్రమే లభిస్తుంది. మరోవైపు చైనా పరిధిలోని నైరుతి ప్రాంతంలో ఉండే క్వింఘాయ్, టిబెటన్ పీఠభూమిలోని ఎత్తైన ప్రదేశాల్లో కూడా హిమాలయన్ గోల్డ్ దొరుకుతుంది. 10 గ్రాముల హిమాలయన్ గోల్డ్ ధర రూ.56వేల దాకా ఉంటుందని ఒక అంచనా. ఇందులోనూ మేలి రకం హిమాలయన్ గోల్డ్ కిలో ధర లక్షల్లోనే ఉంటుందని నివేదిక అంచనా వేసింది. ప్రపంచంలోనే అత్యధికంగా హిమాలయన్ గోల్డ్ ను ఉత్పత్తి చేసే, ఎగుమతి చేసే దేశం చైనానే.

మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

## గ్రాజ్ సొసైటీ సర్వీస్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ




బోనకల్, డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి: గ్రాజ్ సోసైటి సర్విస్ సంస్థ సభ్యులు జాకప్ ఎన్ ఎస్ పాల్ వారి ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు ఆళ్లపాడు గ్రామంలో 100మందికి ఈ సంస్థ ఆధ్వర్యంలో 10రకాలతో కూడిన ప్యాకేజీని దుప్పట్లు, సబ్బులు, పేస్టు, బ్రేస్, కాల్గేటు, స్నేక్స్ ఇతర వస్తూవులు జడ్పిటిసి సుదిర్ బాబు, సర్పంచ్ మర్రి తిరుపతి రావు చేతుల మీదుగా పంపిణి చేయించారు. మండలంలో వివిధ గ్రామాల్లో సుమారు వేయ్యి మందికి పంపిణీ చేసామని సంస్థ వారు తేలియచేసీనారు. ఈ విధంగా పంపిణీ చేసిన సంస్థ సభ్యులకు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు గ్రామ పేద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వారణాసి తర్వాత తిరుపతే

ముంబై, డిసెంబర్ 26,: భారతదేశం ఎన్నో ఆలయాలు, పుణ్యక్షేత్రాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయం. దేశంలో దర్శనీయ పుణ్యక్షేత్రాలలో ఎక్కువ మంది చెప్పే పేరు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి (కాశీ). ఈ సంవత్సరం (2022లో) ప్రజలకు అత్యంత ఇష్టమైన తీర్థయాత్ర గమ్యస్థానంగా వారణాసి నిలిచింది. ఓయో కల్చరల్ ట్రావెల్ 2022 రౌండప్ రిపోర్ట్ ఈ విషయాన్ని వెల్లడించింది. తెలుగు వారి కలియుగదైవం వెంకటేశ్వరుడి నిలయం తిరుమల తిరుపతి సైతం భక్తుల గమ్యస్థానంగా నిలిచింది.దేశ వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో భక్తులు వెళ్లేందుకు ఆసక్తి చూపించిన, దర్శించిన ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా వారణాసి నిలిచింది. ఓయో కల్చరల్ ట్రావెల్ రిపోర్టులో తిరుపతి రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. ఆ తరువాత ఒడిశాలోని పూరీ, పంజాబ్ లోని అమృత్‌సర్, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లను కూడా అత్యధిక ప్రజలు తమకు ఇష్టమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా టాప్ 5 స్థానాల్లో నిలిచాయని ఓయో నివేదికలో పేర్కొన్నారు. నగరాలతో పాటు మహారాష్ట్రలోని షిర్డీ, ఉత్తరాఖండ్ లోని రిషికేశ్, ఉత్తరప్రదేశ్‌లోని మధుర, మహాబలేశ్వర్ (మహారాష్ట్ర)లతో పాటు తమిళనాడులోని మధురై కూడా భారతదేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలలో నిలిచాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆయా ఆధ్యాత్మి పర్యాటక ప్రాంతాలను సందర్శించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.వారణాసి హిందువులు మరియు బౌద్ధులు ఇద్దరికీ ప్రధాన తీర్థయాత్ర కేంద్రాలలో ఒకటి. మొత్తం భారతదేశంలోని మతపరమైన పర్యాటక ప్రదేశాల కంటే దీని ప్రజాదరణ ఎక్కువగా ఉ ంది. ఒక ప్రదేశాన్ని మళ్లీ సందర్శించడానికి చాలా మంది ఇష్టపడరు. అయితే తీర్థయాత్రల విషయానికి వస్తే ఇక్కడికి ఎన్నిసార్లయినా రావడానికి సిద్ధంగా ఉంటారు. పాదయాత్రకు వచ్చే జనంలో వృద్ధులే కాదు, యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. చాలా మంది ప్రయాణికులు ఇప్పుడు గొప్ప సాంస్కృతిక ప్రదేశాలు, తెలియని ప్రదేశాలు, రాజ భవనాలు మరియు మతపరమైన ప్రదేశాలను అన్వేషించడానికి ఉత్సాహంగా ఉన్నారు.ఈ సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు, గ్లోబల్ హాస్పిటాలిటీ టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్ దేశ వ్యాప్తంగా ఆధ్యాత్మిక, పర్యాటక ప్రయాణం, దర్శనీయ స్థలాల వివరాలు సేకరించింది. రాజూలో రూమ్ బుకింగ్ డేటా ప్రకారం, ఆగస్టు నెలలో తీర్థయాత్రలు అధికంగా చేశారు. దేశంలో ఆధ్యాత్మిక ప్రాంతాలలో 2022 ఆగస్ట్ నుంచి అక్టోబర్ నెలల మధ్య రాజూ రూమ్ బుకింగ్ కు అధిక డిమాండ్ ఉంది. ఆధ్యాత్మిక ప్రాంతాలు, దర్శనీయ స్థలాల జాబితాలో వారణాసి దేశంలో అగ్ర స్థానంలో నిలిచింది. ఆగస్ట్ 13న ఇక్కడ అత్యధికంగా రద్దీ కనిపించినట్లు ఓయో రిపోర్ట్ చేసింది.గదుల బుకింగ్స్‌లో యాత్రా స్థలాల్లో వారణాసి అగ్రస్థానంలో ఉంది. ఈ ఏడాది కూడా భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో కాశీ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. గతంతో పోల్చితే శాతం పరంగా చూస్తే షిర్డీ (483 శాతం) తొలి స్థానంలో ఉండగా.. తిరుపతి (233 శాతం), పూరి (117 శాతం)తో వారణాసి తరువాత డిమాండ్ బుకింగ్స్ జరిగిన ప్రాంతాలు. అదే సమయంలో అమృత్‌సర్, హరిద్వార్‌లలో కూడా గదుల బుకింగ్‌లలో భారీ పెరుగుదల కనిపించింది. వీటితో పాటు, మథుర, మహాబలేశ్వర్, మదురై లను అధిక సంఖ్యలో భక్తులు, పర్యాటకులు సందర్శించారు. కరోనా వ్యాప్తి లాంటి భయాలు తొలగిపోవడం, కోవిడ్19 కేసులు తగ్గడంతో ఈ ఏడాది నవంబర్ వరకు భారీగా బుకింగ్స్ జరిగాయని ఓయో ఈ ఏడాది రిపోర్టులో స్పష్టం చేసింది.

## చైనా ఆర్మీ చొరబాట్లు హిమాలయన్ గోల్డ్ కోసమేనా ?

**గత రెండేళ్ల వ్యవధిలో ఏమైందంటే.. ?**

గత రెండేళ్ల వ్యవధిలో చైనాలోని క్వింఘాయ్ ప్రాంతంలో హిమాలయన్ గోల్డ్ సాగు గణనీయంగా తగ్గిపోయింది. 2017లో చైనాలో 43,500 కేజీల హిమాలయన్ గోల్డ్ ఉత్పత్తి జరగగా.. 2018లో ఇది కాస్తా 41,200 కేజీలకు తగ్గింది. ఇక అంతకుముందు 2011 సంవత్సరంలో చైనా పరిధిలో అత్యధికంగా .1.50 లక్షల కేజీల హిమాలయన్ గోల్డ్ ఉత్పత్తి జరిగింది. ఈ లెక్కన గత 10 ఏళ్లలో చైనాలో దీని సాగు దాదాపు నాలుగు వంతులు తగ్గిపోయింది. దీంతో హిమాలయన్ గోల్డ్ సాగుకు అనువైన భూమిని దక్కించుకునే క్రమంలోనే అరుణాచల్ ప్రదేశ్ పరిధిలోని హిమాలయన్ ప్రాంతాలపై చైనా కన్నేసిందని నివేదిక తెలిపింది. ఈక్రమంలోనే ఇటీవల కాలంలో అరుణాచల్ సరిహద్దుల్లో డ్రాగన్ సైన్యం ఆగడాలు మితిమీరాయని పేర్కొంది. మరో కీలకమైన విషయం ఏమిటంటే.. హిమాలయ ప్రాంతాల్లో నివసించే ప్రజలు సంపాదించే ఆదాయంలో దాదాపు 80 శాతం హిమాలయన్ గోల్డ్ సేకరణ నుంచే వస్తుంటుంది.

## నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా మాత్రమే: సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్, డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే నని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . భారతదేశానికి స్వాతంత్రం రాకమునుపు 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో డిసెంబర్ 26న ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అనేక కుట్ర కేసులు ఎదుర్కొని, లక్షలాదిమంది ప్రాణ త్యాగాలతో,ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన ఘనత సిపిఐ దే నని ఆయన అన్నారు. సీపీఐ 97 సంవత్సరాలు పూర్తి చేసుకుని 98వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూడు,గూడు లేనటువంటి నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా ముందు ఉంటుందని వారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల500 మంది ప్రాణాలు ఇచ్చి, లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు భూమిని పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి తప్ప ఏ ఇతర పార్టీలకు లేదని వారు కొనియాడారు.నేడు పాలకవర్గాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు కొనసాగిస్తూ నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్నదని అని తెలిపారు. దేశ సంపదను ఆధాని,అంబానీలకు దోచి పెడుతూ, వారికి రాయితీలు ఇస్తూ రైతులని, కార్మికుల్ని, పేద ప్రజల నడ్డి విరుస్తూ,వారి సంక్షేమాన్ని గాలికి వదిలేయడం సరైనది కాదని ఇప్పటికైనా పాలక వర్గాలు ఉన్నత వర్గాలకు ఊడిగం చేయడం మానుకొని పేద ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వాల పాలన కొనసాగించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగల పెద్దరమేష్, యంగల వెంకటమ్మా, ముత్తేష్, కృష్ణ వేణి, మతాంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చివరిశ్వాస వరకు దేశహితమే స్వయంసేవకుల ధ్యేయం

**జగిత్యాలజిల్లా ఆర్. ఎస్.ఎస్. కార్యవాహ్ గోల్కొండ నాగరాజు**



రాయికల్, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): ఆర్.ఎస్.ఎస్ లో నిత్య శాఖ, ఘోష్ (సంగీతం)వాదనల ద్వారా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణం చేయడం జరుగుతుందని జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు అన్నారు. రాయికల్ మండల కేంద్రములోని ఆర్.ఆర్ గార్డెన్ లో రెండు రోజులపాటు జరిగిన సమారోహ్ (ముగింపు) కార్యక్రమానికి ప్రధాన వక్త గా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన భారతీయ కుటుంట జీవనం ప్రపంచానికి ఆదర్శమని, హిందూ జాతీయత, సంఘటన, ఐక్యత అవసరమని అన్నారు. భారతీయ సంగీతం అందరిని రంజింపజేస్తుందని, మానవ జీవితంలో మిలితమై ఉంటున్నాయని, నాట్యసంగీతాలు మన జీవితాన్ని నడిపిస్తాయని అన్నారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తున్నాయని, కరోనా లాంటి వైరస్ లతో ప్రపంచం కకావికలమౌతుంటే ఆత్మనిర్భర్ తో నిలదొక్కుకుని ఆదర్శంగా నిలుస్తుందని, వ్యక్తినిర్మాణం ద్వారా సర్వోన్నతమైన సమాజానికి రామాయణం జరుగుతుందని, శాఖలలో ఆటపాటల ద్వారా వారికి తెలియకుండానే సర్వోన్నతులుగా నిర్మితమౌతున్నారని అన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ స్వయం సేవకులు సేవాకార్యక్రమాలు చేస్తున్నారని, చివరిశ్వాస వరకు దేశహితమే స్వయంసేవకుల ధ్యేయమని అన్నారు. సంఘంలో ఘోష్ యొక్క విశిష్టత ను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మచ్చ దేవదాసు, వర్గ కార్యవాహ్ సిద్ధ గంగారజం, విభాగ్ ప్రచారక్ భానుచందర్ జీ, జిల్లా ప్రచారక్ లోకేష్ జీ, జిల్లా ఘోష్ ప్రముఖ్ సుద్దాల మల్లేశం, జగిత్యాల జిల్లా నలుమూలల నుంచి వచ్చిన స్వయంసేవకులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, మాతలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట: ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల, డిసెంబర్ 21(ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని కెసిఆర్ నగర్ లో 4520 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో 9 కోట్ల 6 లక్షల తో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ డా.చంద్ర శేకర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కమిషనర్ డా. నరేష్, ఈఈ లు రహమాన్, శేకర్ రెడ్డి, డిఈ లు రాజేశ్వర్, మిలింధ్, జలంధర్ రెడ్డి, డిఎస్పి ప్రకాష్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంఘటన, విశ్వగురువుగా భారత్ ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం



రాయికల్, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి):హిందూ ధర్మ పరిరక్షణ, స్వాభిమాన, స్వావలంబన, నిత్యశాఖ ద్వారా దేశభక్తి కలిగిన ఉన్నతమైన వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పని చేస్తుందని కరినగర్ విభాగ్ సహ ప్రచారక్ భానుప్రకాష్ జీ అన్నారు. రాయికల్ మండల కేంద్రములోని ఆర్.ఆర్ గార్డెన్ లో రెండు రోజులపాటు జరిగే ఆర్.ఎస్.ఎస్. జిల్లా స్థాయి ఘోష్ వర్గ (భారతీయ సంగీత) ఉద్ఘాటన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తివుంటే శివం శివం శక్తి లేకుంటే శవం శవం అని స్వామి వివేకానంద అన్నట్లుగా, సంఘేశక్తి కలౌయుగే చెప్పుకుంటున్నట్లుగా హిందూ సంఘటన, ఐక్యత అవసరమని అన్నారు. సంఘంలో ఘోష్ యొక్క ప్రాధాన్యత ను తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కడపటి రమేష్ రెడ్డి, వర్గ కార్యవాహ్ సిద్ధ గంగారజం, జిల్లా ఘోష్ ప్రముఖ్ సుద్దాల మల్లేశం, జిల్లా సహకార్యవాహ్ సాయిమధూకర్, స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలం లింబుగూడాలో సమేల భీమయ్య చట్టి వార్షికోత్సవం: వాంకిడి జెడ్పీటిసి అజయ్ కుమార్




ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 26 ప్రజాపాలన (ప్రతినిధి) : జిల్లాలోని వాంకిడి మండలం ఖీరిడి గ్రామపంచాయతీ పరిధిలో గల కొలం లింబుగూడ గ్రామంలో శక్తి రూపుడై వేలసిన సమెల భీమయ్య చట్టి వార్షికోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల జడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ పార్టీ సమేతంగా హాజరయ్యి దర్శనం తీసుకున్నారు. ఈ సందర్భంలో సమేల భీమయ్య స్వామి దగ్గర షెడ్, బోర్వెల్ కావాలని కొలం సంఘ ఉపాధ్యక్షులు ఆత్రం జల్పత్ రావు, గ్రామస్తులు చర్చించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి డా"అజయ్ కుమార్. సమెలా భీమయ్య ఆలయ అభివృద్ధి పనులు తప్పకుండా చేద్దాం అని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ భక్తులతో గుడి ఆలయ ప్రాంగణంలో జెడ్పిటిసీ అజయ్ కుమార్ ప్రజలతో పార్టీ నాయకులు,సర్పంచులతో సామాన్య వ్యక్తిగా ఆదివాసీ సంస్కృతిక నృత్య స్టెప్పులతో అలరిస్తూ చిందులేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం కమలాకర్, సరండి సర్పంచ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, టిఆర్ఎస్ నాయకులు అనపర్తి సదాశివ్, వినోద్, లు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... ఘన స్వాగతం పలికిన కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన రావడానికి సంకోచిస్తుంటే వెంటనే స్పందించిన కేసీఆర్.. బండి సంజయ్‌ని రావాలంటూ పిలిచారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతికి బండి సంజయ్‌ను పరిచయం చేశారు. ఇదే క్రమంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా రావటంతో.. ఆయనను కూడా పరిచయం చేశారు. ఈ సన్నివేశం ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిత్యం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేసే బండి సంజయ్.. బహిరంగ సభల్లో.. ప్రెస్ మీట్ పెట్టినప్పుడల్లా బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసే కేసీఆర్.. ఒకే వేదికపైకి రావటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అందులోనూ.. బండి సంజయ్‌ను రాష్ట్రపతికి పరిచయం చేయటం మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు ఇదే అంశంపై సోషల్ మీడియాలో సర్వత్రా చర్చ జరుగుతోంది.

## కరోనా వేరియంట్ ఇలా ఉంటే జాగ్రత్తలు తప్పని సరి



హైదరాబాద్ , డిసెంబర్ 26, :చైనాతో సహా అనేక దేశాల్లో పెరుగుతున్న కొరోనావైరస్ ఇన్ఫెక్షన్ల మధ్య, ప్రజలు ఓమిక్రాన్ యొక్క కొత్త సబ్-వేరియంట్ ః‌ఈ.7 గురించి భయపడుతున్నారు. దేశంలో ఊఎఅ-19 ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి విదేశాల నుండి వచ్చే ప్రయాణీకులను విమానాశ్రయంలో తప్పనిసరి పరీక్షలు చేస్తున్నారు. పాజిటివ్ రిపోర్టు వస్తే ప్రయాణికులను క్వారంటైన్‌లో ఉ ంచుతారు. కరోనా వైరస్ పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవ్య అన్నారు. దీంతో పాటు ఎవరూ అనవసరంగా గుంపులుగా ప్రయాణించవద్దని కోరారు.చైనాతో సహా అనేక దేశాల్లో మరోమారు కరోనా వైరస్ విజృంభిస్తోంది. వైరస్ ఇన్ఫెక్షన్ల మధ్య ప్రజలు ఓమిక్రాన్ కొత్త సబ్-వేరియంట్ ః‌ఈ.7 సమాచారంతో భయపడుతున్నారు. దేశంలో ఊఎఅ-19 ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి విదేశాల నుండి వచ్చే ప్రయాణీకులను విమానాశ్రయంలో తప్పనిసరి పరీక్షలు చేస్తున్నారు. పాజిటివ్ రిపోర్టు వస్తే ప్రయాణికులను క్వారంటైన్‌లో ఉంచుతారు. కరోనా వైరస్ పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవ్య సూచించారు. దీంతో పాటు ఎవరూ అనవసరంగా సమూహాలుగా ఏర్పడరాదని కోరారు.ః‌ఈ.7 మ్యుటేషన్ నుండి సంక్రమణ ప్రమాదం! కరోనా వైరస్ ః‌ఈ.7 కొత్త వేరియంట్ చైనాలోని ప్రజలకు మరోసారి షాక్ ఇచ్చింది. ఈ మ్యుటేషన్ 4 కేసులు భారతదేశంలో కూడా భయపెడుతోంది. కోవిడ్-19 వైరస్ నిరంతరం పరివర్తన చెందుతూ ఉ ంటుంది. దాని లక్షణాలు కూడా మారుతూ ఉంటాయి. కాబట్టి చైనాలో వినాశనం సృష్టిస్తున్న ఓమిక్రాన్ మ్యుటేషన్ కొత్త సబ్-వేరియంట్ ఈ లక్షణం కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండండి! కరోనా వైరస్ ఓమిక్రాన్ రూపాంతరం వలె, దాని ఉప-రూపం ః‌ఈ.7 అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, బలహీనత, వికారం, విరేచనాలు సాధారణంగా ఉంటాయి. వ్యాధి సోకిన రోగులకు కఫంతో కూడిన దగ్గు ఉండవచ్చు. అలాగే ఛాతీ పైభాగంలో, గొంతు దగ్గర నొప్పి ఉంటుంది. శ్వాసకోశ వ్యవస్థ ఇన్ఫెక్షన్ అవుతుంది. అంతేకాకుండా వ్యాధి సోకిన రోగి తుమ్ములు, ముక్కు కారటం లేదా నాసికా రద్దీ సమస్యలను కూడా అనుభవిస్తారు.లక్షణాలు కనిపించిన వెంటనే టెస్టులు తప్పనిసరి.. మీలో ఎవరైనా కరోనా వైరస్ లక్షణాలు ఉంటే, వెంటనే మేల్కొని కోవిడ్-19 పరీక్షలు చేయించుకోండి. వెంటనే క్యాంరెటైన్ పాటించాలి. కరోనా వైరస్ పరీక్ష నెగెటివ్ వచ్చే వరకు డాక్టర్‌తో అందుబాటులో ఉ ండండి. రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లకుండా ఉండండి. పాజిటివ్ రిపోర్ట్ వస్తే డాక్టర్ సూచనలను కూడా పాటించండి.



## దశ దిన కార్యక్రమానికి హాజరైన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజా పాలన.)ఇటీవల మరణించిన పినపాక పట్టి నగర్ గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ బానోత్ మోనికా భర్త బానోత్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత వారితో పాటు స్థానిక సర్పంచ్ బానోత్ పరమేశ్వరి , మాజీ ఎంపీటీసీ తోటమళ్ళ సరిత , మోరంపల్లి బంజార ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి , పినపాక ఎస్సీ సెల్ గ్రామకమిటి అధ్యక్షులు కొట్టె ప్రభాకర్, మోరంపల్లి బంజార బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొబ్బల వెంకటరామిరెడ్డి, అంజనాపురం వార్డు నెంబర్,తదితర పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు.

## గ్రామానికి బాడీపెజర్ విరాళం అందచేత



జన్నారం, డిసెంబర్ 26, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గుడిమదుగు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శోభా దేవి జ్ఞాపకార్థం వారి కొడుకులు శ్రీనివాన్ వేణుగోపాల్ రంగనాథ్ లు 50 వేల విలువైన బాడీ ఫ్రీజర్ ను గ్రామ సర్పంచి వార్డు సభ్యులు సమక్షంలో మురిమడుగు గ్రామానికి బాడీ ఫ్రీజర్ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి బాడీ ఫ్రీజర్ అందజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా దాతలు ఉంటే గ్రామానికి ఉపయోగపడే పరికరాలను అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోలి రామచందర్ రెడ్డి, కమలాకర్ రావు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కందాల..



పాలేరు డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): పాలేరు పాతకాలవ 26వ నంబరు తూము నుండి మంద్రాజుపల్లి కొత్తూరు వరకు కాలువ. పూర్తిగా పూడిపోయి కొత్తూరు కింది భాగం రైతుల పైర్లకు నీరు రాకపోవడంతో. నానా ఇబ్బందులు పడుతున్న విషయం. నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. ఉన్నాం బ్రహ్మయ్య,గారు మరియు ఎంపీపీ వజ్జా రమ్య, గారి ద్వారా పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి,గారి దృష్టికి తీసుకువెళ్లగా తన సొంత ఖర్చులతో. పొక్లెన్ ద్వారా కాలువ పూడిక తీత పనులను నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, మరియు రైతుల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు.కార్యక్రమంలో సురపనేని రామకృష్ణ, వజ్జా శ్రీనివాసరావు, ఆళ్లగడప రాఘవులు, వజ్జా రామారావు, కిలారు ప్రసాదు, నెల్లూరి రామారావు, నెల్లూరి వెంకటయ్య, పాల్గొన్నారు

## సిపిఐ పార్టీ పుట్టిందే పేద ప్రజల కోసం



బెల్లంపల్లి డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పుట్టిందే బడుగు, బలహీన వర్గాల, పేద ప్రజల కోసమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్, రేగుంట చంద్రశేఖర్, లు అన్నారు.సోమవారం సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి, జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ఆవిర్భవించిన పార్టీ గత 98 సంవత్సరాలుగా, అనునిత్యం పేద ప్రజలకు అండగా ఉంటూ, పార్టీ, మరియు ప్రజా సంఘాల ద్వారా కార్మికుల, కర్షకుల, హక్కుల కోసం, పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు చిప్ప నరసయ్య, బొల్లంపూర్ణిమ, పట్టణ కార్యదర్శి డి ఆర్ శ్రీధర్, జిల్లా సమితి సభ్యులు బొంతల లక్ష్మీనారాయణ, గుండా చంద్ర మాణిక్యం, ఆడెపు రాజమౌళి, ఎల్తూరి శంకర్, అమృత, సోనియా, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే సతీమణి జయతార



బెల్లంపల్లి డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని వేమనపల్లి మండలం, బుయ్యారం గ్రామ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, కిష్టాగౌడ్ ఇటీవల మరణించగా, ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి సోమవారం ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయన్ని, ఆయన కుటుంబ సభ్యులైన శేకర్ కు సోమవారం క్యాంపు కార్యాలయంలో అందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సతీమణి దుర్గం జయతార.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళీ వేణుమాధవ్, ఎంపీపీ ఆత్రం గణపతి, బుయ్యారం సర్పంచ్ గోగర్ల శ్రీనివాస్ , ఉప సర్పంచ్ భీమయ్య , విద్య కమిటీ చైర్మన్ కండూరి భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 28న భద్రాచలం రానున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము..



బూర్గంపాడు ( ప్రజా పాలన. )భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 28వ తేదీన భద్రాచలంలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ బీపీఎల్ పాఠశాల ప్రాంగణంలోని మూడు హెలీప్యాడ్లను సిద్ధం చేస్తున్నారు. సారపాక, భద్రాచలంలో లాడ్జీలు అద్దెకివ్వద్దని, దుకాణాలను మూసివేయాలని అధికారులు ఇప్పటికే నోటిసులు జారీ చేశారు.రాష్ట్రపతి . పర్యటన రోజున భద్రాచలం, సారపాకల్లో 144వ సెక్షన్ ను విధించాలని, రెండు పట్టణాలను సర్వాంగసుందరంగా అలంకరించాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. శుక్రవారం సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు.కాగా భద్రాచలంలోని రామాలయం పరిసరాల్లో రహదారిపైకి ఉన్న రేకుల షెడ్లను సిబ్బంది తొలగించారు. రామాలయ ప్రాంగణంలో రాష్ట్రపతి కోసం ప్రత్యేకంగా రూపొందించిన గ్రీన్ రూములకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ప్రత్యేకంగా క్రిటికల్ కేర్ బాక్సును ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచనున్నారు. రామాలయాన్ని సందర్శించిన సమయంలో దేవస్థానంలో వైదిక పరిపాలన సిబ్బంది నిర్దేశిత సంఖ్యలోనే అనుమతించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఎవరెవరు ఏ ప్రాంతంలో విధులు నిర్వహిస్తారనేదానిపై వివరాలను దేవస్థానం అధికారుల నుంచి జిల్లా అధికారులు సేకరించారు. ఆలయ దర్శనం అనంతరం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.50 కోట్లతో ప్రసాద్ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. భద్రాచలం విచ్చేయుచున్న రెండో రాష్ట్రపతిగా ద్రౌపతి మురుము నిలిచారు .గతంలో 1965 సంవత్సరంలో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ గోదావరిపై నిర్మించిన వంతెనను ప్రారంభించినందుకు వచ్చారు.రాష్ట్రపతి రాకను పురస్కరించుకొని ఇప్పటికే భద్రాచలం, సారపాక ప్రాంతాల్లో సాయుధ పోలీసుల తనిఖీలు, గస్తీలు భారీగా పెరిగాయి. రామాలయం చుట్టూ సాయుధ పోలీసు బలగాలను ఇప్పటికే మోహరించారు. రాష్ట్రపతి పర్యటన సమయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆమె వెంట రానుండగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రానున్నట్లు దేవస్థానం అధికార వర్గాలకు సమాచారం అందినట్లు తెలిసింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఆర్ అండ్ బీ ఈఈ బీమ్లా, పంచాయితీరాజ్ ఈఈ సుధాకర్, వైద్యాధికారులు డాక్టర్ శిరీష, రవిబాబు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. ద్రౌపతి ముర్ము ఒడిస్సా రాష్ట్రానికి చెందినవారు 1997లో కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్తానని ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి బిజెపి ఎస్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలుగా పనిచేశారు. 2015 నుండి 2021 వరకు జార?ండ్ గవర్నర్గా బాధ్యతలు చేపట్టారు. జులై 26 ,2022న భారత 15వ రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## ప్రభుత్వ అనుమతి లేని ప్లాట్లను ప్రజలు కొనొద్దు



బెల్లంపల్లి డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, తాండూరు, మండలాలలో అధికారుల అనుమతి లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా ప్లాట్లుగా చేసి అమ్ముతున్న స్థలాల్లో ప్లాట్లు అమ్మకూడదు, కొనేవారు కొనకూడదనీ , అధికారులు వెంచర్లలో వేసిన బి టి రోడ్లను ట్రాక్టర్లతో శనివారం తొలగించారు. వివరాల్లోకి వెళ్తేమంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలోని తిరుమల హిల్స్ , దాన్ని ఆనుకొని కొత్తగా వెలసిన కొత్త వెంచర్ల లో ప్రజలు ప్లాట్లను కొనకూడదని, అమ్మకూడదని, జిల్లా సంయుక్త కలెక్టర్ మధుసూదన్ నాయక్, బెల్లంపల్లి తాసిల్దార్ కుమారస్వామి, పంచాయితీ రాజ్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయా స్థలాలను అధికారులు పరిశీలించారు,తిరుమల వెంచర్స్ మరియు నూతనంగా వెలుస్తున్న వెంచర్లకు, ప్రభుత్వ అనుమతి లేదని, ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్లాట్లుగా చేసి అమ్ముతున్నారని, స్థలాలను ఎవరు అమ్మకూడదనీ, కొనకూడదనీ, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వెంచర్లుగా ఏర్పాటు చేసిన స్థలాలు ప్రభుత్వ స్థలాలుగా గుర్తించామని, ప్రభుత్వ అధికారులు తిరిగి పరిశీలన జరిపి నివేదిక ఇచ్చేవరకు, ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని వారిని హెచ్చరించినట్లు తెలిసింది.ఈ మధ్య కాలంలో తాండూర్ మండలంలో ప్రభుత్వ భూముల్లో వేసిన పిట్ట గుడిసెలను కూడా తోలగించామని వారు తెలిపారు.

## అనుమతులు లేని లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 26 (ప్రజాపాలన, ప్రతినిధి) :ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలంలో కొంతమంది వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా లేఅవుట్లు తీసుకోని భూ విక్రయాలు చేస్తున్నరని, వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ వాంకిడి మండలంలో కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది వ్యక్తులు అక్రమ లేఅవుట్లు చేస్తూ భూ విక్రయాలు చేస్తూ దందా కొనసాగిస్తున్నారని అన్నారు. లేఅవుట్లు తీసే ముందు రెవెన్యూ శాఖ నుండి అనుమతులు లేకుండా మండల కేంద్రంలో అక్కడక్కడ లేఆవుట్లు తీసుకొని భూ విక్రయాలు చేస్తూ భవనాలు నిర్మిస్తున్నారని,దానితో వర్షాలు వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో వర్షపు నీరు నిండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.లేఅవుట్లకు అనుమతులు లేకనే యాజమాన్యులు తమకి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, వీరికి రెవెన్యూ అధికారులు కూడా తోడు కావడంతో అడ్డు అదుపు లేకుండా లేఅవుట్లు తీసుకోని దందా కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా లేఅవుట్లు అన్ని పర్మిషన్ లతో కూడుకుని ఉండాలని నిర్ధారించిందని, వాటిని పక్కనబెట్టి అధికారుల అండదండలతో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో ఉన్నతాధికారులు లే అవుట్ ల పై చర్యలు తీసుకోవలని,తక్షణమే వాటిపై విచారణ జరిపించి వెంచర్లు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో మండలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు నాగోసే సోమయ్య ఆదే శ్రీకాంత్,లు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే బీసీల అంతిమ లక్ష్యం




జన్నారం, డిసెంబర్26, ప్రజాపాలన: బిసిలకు రాజ్యాధికారం సాధించడం బీసీ ఉద్యమ అంతిమ లక్ష్యమని బీసీ కులాల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ ఉద్యమ సంక్షేమ సంఘం కో కన్వీనర్ కే ఏ నరసింహులు పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మాట్లాడుతూ చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలో కులాల వారీగా జనాభా లెక్కల వివరాలు లేకపోవడం వలన రిజర్వేషన్ల శాతం నిర్ణయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. జనాభా గణనలో బీసీ కుల గణన చేపట్టాలని అన్నారు. పంచాయతీ రాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 52 శాతానికి పెంచాలన్నారు. బిసిలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించేందుకు బీసీ యాక్ట్ ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ బీసీల రిజర్వేషన్లు 27 శాతం నుంచి 56శాతానికి పెంచాలన్నారు. కేంద్రస్థాయి బడ్జెట్ తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. బీసీలకు సామాజిక రక్షణ భద్రత కల్పించడానికి బీసీ యాక్ట్ తీసుకురావాలన్నారు. తదుపరి ఝురాసంగంలో బీసీ బాలురా ,కేజీబీవి ,ఆదర్శ , మహాత్మా జ్యోతిరావు పూలే ఓయ్ విద్యాలయాలను బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకు వస్తామని రాజు తెలియజేశారు. కేంద్రస్థాయి లో రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బీసీ సంఘాల సంక్షేమ సంఘం కోడూరు చంద్రయ్య, కొంతం శంకరయ్య, కాసెట్టి లక్ష్మణ్, గంగయ్య, నరసయ్య, మూల భాస్కర్ గౌడ్, దండవేణి చంద్రమౌళి, శిరవేణి పెద్దిరాజం, శ్రీరాముల గంగాధర్, మామిడి విజయ్, ముదెళ్ల శంకర్, బురగడ్డ జగన్, సిరవేణి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరుపల్లి రజనికుమారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



బూర్గంపాడు (ప్రజా పాలన.):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవెండి నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరుపల్లి వంశీకృష్ణ అమ్మ, వల్లూరుపల్లి రజనీకుమారి ఇటీవల మరణించారని విషయం తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి రజనీకుమారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు , వారితో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు , బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ , స్థానిక సర్పంచ్ కోర్సు లక్ష్మి , కొల్లేటి భవాని శంకర్, తాళ్లూరి పంచాక్షరయ్య మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు...



ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 27, డిసెంబరు 2022

# ఎం.ఎస్.పి కోసం మరో ఉద్యమం

అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 35వ జాతీయ మహాసభ కేరళ లోని త్రిసూర్ లో డిసెంబర్ 13 నుంచి 16 వరకు జయప్రదంగా జరిగిన విషయం తెలిసిందే. వ్యవసాయ బిల్లుల వ్యతిరేక రైతు ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఆ సమయానికి తలవంచినా...ఇప్పటిదాకా రాతపూర్వక హామీలను అమలు చేయకపోవడం దేశానికి, రైతాంగానికి ద్రోహం చేయడమేనని, వాటిని సాధించుకునేదాకా పోరాడాలని మహాసభ తీర్మానించింది.మూడు కీలక అంశాలపై 3 కమిషన్లు వేసి చర్చించి వాటి సారాంశాన్ని మహాసభకు సమర్పించింది. 1) భూమి, భూసంబంధ సమస్యలు, భూసేకరణ విధానం, రైతులకు జరుగుతున్న అన్యాయాలు. 2) అన్ని పంటలకు కనీస మద్దతు గ్యారంటీ చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాల్సిన అవసరం, 3) వ్యవసాయ రంగంలో ఫైనాన్షియల్ పెట్టుబడి – జొరబడుతున్న తీరు, రైతాంగం దోపిడీకి గురవుతున్న వైనం. ఈ మూడు కమిషన్ల నివేదికలు ప్రతినిధుల ఆలోచనా శక్తిని పెంచడానికి దోహదపడ్డాయి. అనవసరంగా వచ్చి పడుతున్న విదేశీ వ్యవసాయ వస్తువులను నిలిపివేయాలని, గ్రామీణ ఉపాధి పథకానికి నిధులు తగ్గించడం కాదు పెంచాలని, కార్పొరేట్లకు ప్రత్యామ్నాయంగా కోపరేటివ్లను అభివృద్ధి చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మికులను ఉత్పత్తిలో భాగస్వాములను చేసే మెరుగైన చట్టాలను చేయాలనే తీర్మానాలను మహాసభ చర్చించి ఆమోదించింది.

చర్చలలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వారి విలువైన అనుభవాలను ప్రస్తావించారు. వ్యవసాయ రంగం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రీతిన ఉంది. కాశ్మీరు, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో యాపిల్ పంట అధికంగా పండించిన రైతులు ప్రభుత్వ విధానాల వలన అప్పుల పాలవుతున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి చోట్ల పత్తి రైతులు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఉల్లిపాయలు, ఆలుగడ్డలు, ఇతర దుంపలు, వ్యవసాయం గిట్టుబాటు కాకున్నాయి. వరి, ధాన్యం, గోధుమలు పంజాబ్ హర్యానా పశ్చిమ యు.పి లాంటి చోట్ల ప్రొక్యూర్‌మెంట్‌లో, ప్రభుత్వాల మద్దతు ధరకు కొంటున్నారు. ఇతర విశాల భారత దేశంలో ఎక్కడా ఇది అమలు కావడం లేదు. దేశంలో తొమ్మిది కోట్ల మందికి పైగా రైతులు పాల ఉత్పత్తిపై ఆధారపడి ఉన్నారు. ఒక లీటరు ఆవు పాలు ఉత్తరప్రదేశ్‌లో రూ.15 రూపాయలు ఉన్నాయంటేనే పరిస్థితి అర్థమవుతుంది. అదే కేరళలో రూ.36 (3.5 శాతం వెన్న) ఉంది. మేత, దాణా, ఇతర ఖర్చులు పెరిగి సంవత్సరానికి 50 లక్షల కుటుంబాలు ఈ రంగం నుంచి బయటకు వస్తున్నారు. 5 శాతం జిఎస్‌టి విధించిన తరువాత పిల్లలు తాగే పాలు కూడా భారమైపోతున్నాయి. పోరాటం చేసి రంగాన్ని కాపాడుకోవాలని చెప్పారు.మోడీ ప్రభుత్వం రైతుకు రెట్టింపు ఆదాయం వచ్చేట్లుగా చేస్తానన్నది. కానీ ఆచరణలో బూటకంగా తయారయింది. రైతుల ఆత్మహత్యలు పెద్ద సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయి. ఈ సంక్షోభం నుంచి బయట పడాలంటే కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ తరహాలో రుణ విముక్తి చట్టం చేయాలని ప్రతినిధులు కోరారు.కేరళలో సహకార వ్యవస్థ సుమారు వంద సంవత్సరాల పైన చరిత్ర కలది. అది క్రమంగా నూతన పద్ధతుల ఒరవడిని, విధానాలను తోడు చేసుకుని అభివృద్ధి పథంలో సాగుతున్నది. ఈనెల 17వ తేదీన ఆంధ్ర, తెలంగాణ ప్రతినిధులు 28 మంది మూడు సహకార సొసైటీలను, ఒక పంచాయతీ ఆఫీసును, ఒక ప్రాథమిక పాఠశాలను దర్శించడం జరిగింది. మొదట విజిట్ చేసిన సొసైటీ గ్రామీణ స్థాయిలో ఉంది. దానిలో పదివేల మంది సభ్యులు ఉన్నారు. వారి సరాసరి సొంత భూమి తలసరి విస్తీర్ణం 6.8 సెంట్లు. 160 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. బ్యాంక్ ఒక్కో రైతుకు కనీసంగా పదివేల నుంచి 15 వేల వరకు వడ్డీ లేని రుణం ఇస్తుంది. సకాలంలో చెల్లించాలి. బ్యాంకు తో పాటు మంచి సూపర్ మార్కెట్లు, మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. చిన్న రైతు బజార్ నిర్వహిస్తున్నారు. నాబార్డ్ బ్యాంకు నుంచి కొత్త ప్రాజెక్టు వచ్చింది. కొబ్బరి నూనె తీసే ఫ్యాక్టరీ పెట్టడానికి స్థలం, యంత్రాల కొనుగోలుకు 2.3 కోట్లు కేటాయించబడింది. ప్రతి సంవత్సరం ప్రతి రైతుకు 20 వేల రూపాయలు బోనస్ వస్తుంది. సభ్యులు ఎవరైనా చనిపోతే పది వేల రూపాయలు ఇస్తుంది. పంచాయతీ ఆఫీసే ఒక మండల స్థాయిలో ఉంది. పంచాయతీ స్థాయిలోనూ విద్య, వైద్యం, ఆర్ అండ్ బి లాంటి విభాగాలకు స్టాండింగ్ కమిషన్ల పర్యవేక్షణ ఉన్నది. ప్రజల అజమాయిషీలో పరిపాలన సాగటమంటే ఏమిటో ఆచరణలో అక్కడ మేము చూశాం. వరి ధాన్యం క్వింటాలు రూ.2840కు రాష్ట్ర ప్రభుత్వం కొంటున్నది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తున్నది. వ్యవసాయ పంటలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం, పంటలకు అదనపు విలువలతోబాటు మిషనరీని తోడు చేయడం, వివిధ నూతన పద్ధతులను పాటించడం చేస్తుంది. సహకార సంస్థలను, ఎఫ్.పి.ఓ లను నూతన ఒరవడిలో నడుపుతూ రైతాంగానికి అదనపు ఆదాయం చేకూరేలా చూస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రైతాంగానికి ఆయా రాష్ట్రాలలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఉదాహరణకు– అఖిల భారత స్థాయిలో సరైన విత్తన చట్టం ఇంతవరకు లేనందున (పార్లమెంటులో ప్రవేశపెట్టారు) కల్తీ విత్తనాల సమస్య అన్ని రాష్ట్రాలలో కనిపిస్తున్నది. ఎరువుల ధరలు దాదాపుగా రెట్టింపయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పైనే ఆధారపడితే శ్రీలంక ఆహార సంక్షోభం లాంటి ప్రమాదం వచ్చి ఉండేది. అధునాతన నూతన మార్కెట్ల విధానం విఫలమైంది. అది రైతులకన్నా వ్యాపారస్తులకు బాగా దోహదపడుతున్నది. ఆవును రాజకీయ పావుగా మార్చి మైనారిటీలపై దాడులు పెంచారు. వట్టిబోయిన ఆవులు, ఎద్దులు వ్యవసాయానికి పనికి రాక రోడ్లపై వాహనాల ప్రమాదానికి కారణం అవుతున్నాయి. ప్రధానమంత్రి ఫసల్ బీమా కార్పొరేట్ కంపెనీలకు కోట్లు కురిపిస్తుండగా రైతాంగానికి వివిధ రాష్ట్రాలలో ఏవిధంగాను ఉపయోగపడడం లేదని ప్రతినిధులు గుర్తించడం జరిగింది. వేల కిలోమీటర్ల పొడవున అమర వీరుల జాతాలు, సభలు, ప్రజా సమస్యల నివేదనలు, చివరలో బహిరంగ సభ...ప్రతినిధులను ఎంతగానో ఉత్సాహపరిచాయి. భవిష్యత్‌లో వివిధ రైతు సంఘాలను, కార్మిక సంఘాలను కలుపుకొని చేయబోయే విశాల పోరాటాల బాధ్యతతో, ఉత్సాహంతో ప్రతినిధులు వెనుదిరిగారు.

# సవాళ్లకు సిద్ధంచేసిన 2022

వచ్చే ఆదివారానికి మనం 2023లో ప్రవేశిస్తాం. అది ఎన్నికల సంవత్సరం కూడా అవుతుంది. లోక్‌సభ ఎన్నికలూ 2024 మొదట్లోనే పూర్తి కావాలి. పాలక పార్టీలన్నీ ఎన్నికల జ్వరంలో మునిగిపోయాయి. నిజానికి ఇప్పటికే ఆ వాతావరణం చూస్తున్నాం. వివాదాలు పరాకాష్టకు చేరాయి. రాజకీయ సామాజిక జీవితంలోని ప్రతిరంగమూ ప్రకంపనలకు గురయింది. గతంలో ఎంత చెప్పినా అర్థం కాని అంశాలు ఇప్పుడు కొంత బోధపడుతున్నాయి. కోల్‌కతాలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బిగ్ బి అమితాబ్ బచన్ దేశంలో ప్రాథమిక హక్కుల పరిస్థితి గురించి, భావస్వేచ్ఛ గురించి ఆవేదన ప్రకటించడం అందులో ఒకటి. గోవా చిత్రోత్సవంలో జ్యూరీ చైర్మన్ ఇజ్రాయిలీ దర్శకుడు లిపిడ్ 'కాశ్మీర్ ఫైల్స్' కేవలం చవకరకం ప్రచార చిత్రమని ధైరంగా కొట్టిపారేయడం మరొకటి. అత్యున్నత న్యాయస్థానం పౌరహక్కుల రక్షణ చేయలేకపోతే మేమెందుకని కేంద్రాన్ని ప్రశ్నించడం ఇంకోటి. ఈ మూడు సందర్భాలు కూడా దేశం ముందున్న ప్రధాన సవాలును సూటిగా చెబుతున్నాయి. తెలుగునాట చూస్తే గురజాడ పురస్కారాన్ని ఛాందస ప్రవచనకారులకు ఇవ్వడంపై విస్తృత స్థాయిలో నిరసన వ్యక్తం కావడం పునరుద్ధరణవాద శక్తులపై ప్రగతివాదుల కదలికను చెబుతుంది. ఇదే సమయంలో సినిమా రంగంలో మతతత్వ భావాలతో కూడిన పునరుద్ధరణవాద సినిమా ప్రపంచ స్థాయికి చేరడం ఆందోళనా పెంచుతున్నది. మీడియా మోడియాగా మారే క్రమం కొనసాగింది. ప్రత్యామ్నాయంగా ఉండాల్సిన సోషల్ మీడియాను కూడా పెద్ద పార్టీలు, వ్యాపార శక్తులు పక్కదోవ పట్టిస్తున్నాయి.




మార్కెట్ శక్తుల చెలగాటం ప్రపంచ కుబేరుల జాబితాలోని భారతీయ మహా సంపన్నులు లక్షల కోట్లకు ఎగబాకడం శరవేగంగా జరిగింది. బ్యాంకులు వారికి 13 లక్షల కోట్లకు పైగా కట్టబెట్టిన ఉదంతం అధికారికంగానే వెల్లడైంది. ఇక విశాఖ ఉక్కు బేరం కొనసాగుతున్నది. స్వయంగా కేంద్ర నేతలు ఖండించినా సింగరేణి గనులలో కొంత భాగం వేలానికి పెట్టడం ఈ కాలంలోనే జరిగింది. ఓడరేవులు, గనులు, విమానాశ్రయాలు అన్నీ ప్రయివేటు చేతుల్లోకి వెళుతున్నాయి. సంఘ పరివార్ మతతత్వం మార్కెట్ శక్తుల విశృంఖలత కలగలసిన మోడీ పాలన ఈ ఏడాది మరింత వెర్రితలలు వేసింది.

ఎన్నికలలో కొత్త పరిణామాలు

దేశం వివిధ ప్రాంతాలలో ఏడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగితే బిజెపి అయిదు తెచ్చుకుంది. గుజరాత్‌లో కాంగ్రెస్ బలం మూడో వంతుకు పడిపోతే బిజెపి బలం బాగా పెంచుకొంది. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ విజయం కొంత ఊరట, ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలలో విజయం, అంతకు ముందు పంజాబ్‌లోనూ అధికారం చేపట్టి గుజరాత్‌లో 13 శాతం ఓట్లు తెచ్చుకోవడంతో ఆప్‌కు జాతీయ హోదా లభించింది. బిజెపిని ప్రధాన ప్రత్యర్థిగా ప్రకటించకుండా మామూలు మాటలకే ఆప్ రాజకీయ విధానం పరిమితమవడం సందేహాలు కలిగించింది. కేరళలో సిపిఎం రెండోసారి విజయం సాధించి సుదీర్ఘకాల వరవడిని మార్చింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈ ఏడాదిలో బిజెపితో తెగతెంపులు చేసుకుని మళ్లీ తేజస్వి యాదవ్ ఆర్జేడీతో కలిశారు. బిజెపిపై తీవ్ర విమర్శలు చేయడం మొదలెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి మోడీ విధానాలపై విరుచుకుపడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ బీహార్ వెళ్లినపుడు కూడా ఈ ప్రసక్తి రాగా ఆయన దాటవేశారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి కెసిఆర్‌తో నడుస్తున్నారు. బిఆర్ఎస్ ఎ.పి కి విస్తరించాలని చూస్తోంది.

ప్రాంతీయ పార్టీల పాట్లు

మరో వంక తెలంగాణలో అస్త్ర సన్యాసం చేసి ఎ.పి కే పరిమితమైన చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ఖమ్మం సభతో పునఃప్రారంభం చేశారు. ఆరెస్సెస్ బాధ్యులొకరు ఇచ్చిన సలహా మేరకే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎ.పి ఎన్నికలలో బిజెపితో మెప్పు కోసమేనని కూడా చెబుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్‌తో కలిస్తేనే తమకు గట్టి మెజార్టీ వస్తుందని టిడిపి అంతర్గత సర్వే తేల్చిందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. ఏమైనా టిడిపి రాజకీయం అక్కడే పరిభ్రమిస్తున్నది. మరోవైపున వైఎస్ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం కూడా రాజకీయ ప్రశ్నలకు దారితీసింది. వైసీపీ ప్రభుత్వం బిజెపికి కేంద్రంలో అనుకూలంగా వుంటూనే తెలంగాణపై ఆసక్తి లేదని ప్రకటించింది. జనసేన పవన్ కల్యాణ్ ఇప్పటికీ ఓట్లు చీలనివ్వబోనని ఒకసారి, ప్రజల మద్దతు వుంటే తనే ముఖ్యమంత్రి అవుతానని మరోసారి రకరకాలుగా మాట్లాడుతూ తమ శ్రేణులనూ ఇతరులనూ కూడా తికమక పెట్టారు. ప్రధానంగా కాపులను తమ వైపు తిప్పుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలు తమతమ వ్యూహాలతో హంగామా చేస్తున్నాయి. ఇతరత్రా కూడా కుల రాజకీయాలు బాగా పెరిగాయి. తెలంగాణ ఎ.పి మళ్లీ కలిసే అవకాశముంటే తాము ముందుంటామని వైసీపీ చేసిన ప్రకటన, దానిపై తెలంగాణ నేతల దాడి మరోసారి విభజన రోజులను గుర్తు చేసింది. ఎ.పి ప్రభుత్వం విభజన సమస్యల పరిష్కారంలో జాప్యంపై సుప్రీం కోర్టులో తెలంగాణపై కేసు వేసింది. మూడు రాజధానుల బిల్లు ఉపసంహరణ ఆరు నెలల గడువులోపు అమరావతినే కట్టాలంటూ ఎ.పి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు ఆ మేరకు నిలిపేసింది. మార్గదర్శికీ వైసీపీకి ఘర్షణ పునరావృతమైంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలుకై బిజెపి దళారులు దిగిపోవడం సంచలనం సృష్టించింది. మునుగోడు ఉప ఎన్నికలలో కమ్యూనిస్టుల మద్దతుతో బిఆర్ఎస్ గట్టెక్కడమే గాక భవిష్యత్ సమీకరణాలను గురించి ప్రశ్నలు లేవనెత్తింది. కెసిఆర్ కుమార్తె కవితను ఢిల్లీ ఉప ముఖ్యమంత్రితో పాటు లిక్కర్ స్కామ్ ఛార్జిషీట్‌లో చేర్చడం, వైసీపీ ఎం.పి విజయసాయిరెడ్డి దగ్గర బంధువులను దాంట్లో ముద్దాయిలుగా చేర్చడం దేశం దృష్టిని ఆకర్షించింది.

అంతర్జాతీయ రంగంలో..

అంతర్జాతీయంగా ఫిబ్రవరిలో మొదలైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతూనే వుంది. భారతదేశం యుద్ధ విరమణ జరగాలంటూనే రష్యా దగ్గర చమురు కొనే హక్కును నిలబెట్టుకుంది. జి20 నాయకత్వం దేశానికి రావడం, దానిపై ప్రధాని అఖిలపక్ష చర్చ నిర్వహించడం బట్టి చూస్తే ఎన్నికలలో దీన్ని ప్రధాన ప్రచారాస్త్రంగా చేసుకోవడం తథ్యమని స్పష్టమైంది. భారత చైనా సరిహద్దులలో కొన్ని ఘర్షణలు పునరావృతమైనా రెండు దేశాలు వాటిని శ్రుతి మించకుండా జాగ్రత్త పడ్డాయి. ఈ విషయంలో బిజెపి దాగుడుమూతలు ఒకవైపు, కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల అతి స్పందన మరోవైపు, మీడియా అత్యుత్సాహం ఇంకోవైపు వివాదాన్ని పెద్దగా చూపుతున్నా అదే సమయంలో ఇరుదేశాల సంప్రదింపులు కూడా కొనసాగుతున్నాయి. చైనా అధ్యక్షుడుగా సీ జిన్ పింగ్ మరోసారి ఎన్నిక కావడం గురించి బడా మీడియా ఉద్ధృత కథలువదలినా చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభ వాటిని వమ్ము చేసింది. ఇప్పుడు మళ్లీ కరోనా ఆంక్షలపై తిరుగుబాటు అనీ, వాటిని సడలించిన తర్వాత విచ్చలవిడిగా కరోనా విజృంభణ అని గతంలో లాగే విపరీత ప్రచారం కొనసాగుతోంది. గొప్ప సంపదగా ప్రచారమైన క్రిప్టో కరెన్సీ ఇంతలోనే కూలిపోయింది. రిజర్వుబ్యాంకు భారతీయ డిజిటల్ నోట్‌ను లాంచనంగా విడుదల చేసింది. కరోనా కాలంలో ఎన్నో ఒడుదుడుకులు చూసిన ఐ.టి రంగంలో 2008 మాంద్యాన్ని మించిన తొలగింపులు ఖాయమంటున్నారు. దేశంలో కోవిడ్ వేరియంట్ ప్రవేశం ఘటనలు పెరగడంతో గతానుభవాల నేపథ్యంలో తీవ్రమైన సందేహాలు అలుముకుంటున్నాయి. ప్రధాని మోడీ తనదైన శైలిలో భిన్న సంకేతాలు ఇస్తూ ఉత్కంఠ పెంచుతున్నారు.

వివిధ రంగాల పరిస్థితి

మత సామరస్యంపైనా లౌకిక వాదుల పైన దాడులు ఈ కాలంలో పెరిగాయి. ప్రార్థనా స్థలాల చట్టం–1991 వున్నా కాశీ, మధుర మందిరాలపై కోర్టులు విచారణ చేశాయి. కాశ్మీర్‌లో 370 రద్దు, పౌరసత్వ సవరణచట్టం సమీక్ష, ఎన్నికల బాండ్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంలో లొసుగులు, నగదు రద్దు నిర్ణయం సమీక్ష వంటి కేసులన్నీ ఇంకా విచారణలోనే వున్నాయి. బిజెపి యేతర పార్టీలపై ఇ.డి, ఐ.టి, సిబిఐలను ప్రయోగించే త్రిశూల వ్యూహం తీవ్రంగానే అమలైంది. రాష్ట్రాలకు నిధుల కోత, హక్కులపై కేంద్రం దాడి మరింత ఉధృతమైంది. గవర్నర్ల జోక్యం పరాకాష్టకు చేరింది. న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బ తీసే ప్రయత్నం పెద్ద ఎత్తున సాగుతున్నది. సుప్రీం కోర్టు ఈ ఏడాదిలో ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులను చూసింది. ప్రజల తరపున పోరాడే కొద్ది మందికి ఉపశమనం లభించినా అనేక మంది నిర్బంధంలోనే వున్నారు.

భారతీయ సినిమా రంగం కరోనా దెబ్బ నుంచి కోలుకుని మళ్లీ ఉత్సాహం పుంజుకోవడమేగాక ఓటిటి ప్రభావం పెరిగింది. సినిమా రంగంలో ఆర్ఆర్ఆర్, పుష్ప, కెజిఎఫ్2, కాంతార...వంటివి అంతర్జాతీయ రికార్డులు సాధించి బాలీవుడ్‌నే గాక హాలీవుడ్‌ను కూడా కుదిపేశాయి. కాకుంటే మొదట ప్రస్తావించుకున్నట్టు వీటిలో పునరుద్ధరణవాద ధోరణులూ పెరిగాయి. కొద్దో గొప్పో సామాజిక న్యాయ భావనను, దిగువ వర్గాల అభ్యున్నతిని చెప్పిన దర్శకులు కూడా వ్యాపార అవసరాల కోసం వాతావరణంలో ఇమిడిపోవడం కోసం ఇటాటి సినిమాలకు పట్టం కట్టడం ఆందోళనకరం. హీరో కృష్ణ, కృష్ణంరాజు, సత్యనారాయణ వంటి దిగ్గజాలు ఈ ఏడాది దూరమైనారు. మధురాంతకం నరేంద్ర నవలకూ వారాల ఆనంద్ అనువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు దక్కడం హర్షం కలిగించింది. వివిధ రంగాల్లో ప్రతిభావంతులు, యువశక్తులు ప్రతికూల పరిస్థితులలోనూ పలు విజయాలు సాధించారు.

విపరీతంగా పెరిగిన నిరుద్యోగం, పెరిగే ద్రవ్యోల్బణం, అధిక ధరల పోటు వీటి మధ్య మోడీ సర్కారు గొప్పలు కుప్పకూలుతున్నాయి. పాలక వర్గాలు తమ జీతభత్యాలపైనా గతంలో సాధించుకున్న హక్కుల పైనా ఉపాధి, ఉద్యోగ భద్రతలపైనా చేస్తున్న దాడులను కార్మికవర్గం గట్టిగా ప్రతిఘటించింది. గత ఏడాది మోడీ హామీలతో తీవ్ర ఆందోళన విరమించిన రైతాంగం హామీలు వమ్ము చేసిన కేంద్రం పై మరోసారి పోరాడేందుకు సిద్ధమవుతున్నారు. మహిళలు తమపై కొనసాగుతున్న దాడులనూ అవకాశాల నిరాకరణనూ నిరసిస్తూ ఆందోళన బాట పడుతున్నారు. చివరగా ముంచుకొస్తున్న కరోనా ముప్పును ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధమవుతున్నారు. అందుకే అనేక విధాల 2022 కొత్త సవాళ్లకు సమాయత్తం చేసిన కాలంగా మిగిలిపోనుంది.

# మనుషులు చేసిన దేవుళ్ళు

ఇప్పుడు మనిషి ఒక్కడే
దేవుళ్లే అనేకం
కులానికి ఒక దేవుడు
మతానికి మరో దేవుడు
వర్గానికి ఇంకో దేవుడు

ఆకలి కడుపుతో
మనిషి సతమతమౌతుంటే
మొదటి నైవేద్యం దేవుడికి
చింపిరి బట్టలు మనిషివైతే
పట్టువస్త్రాలు దేవ దేవునికి
కళ్ళముందున్న ఆకలి తీరదు
గర్భగుడిలో కదలలేని దేవునికి మాత్రం
అంగ రంగ వైభోగాలు !

మన చుట్టూ ఎందరో అభాగ్యులున్నా
సాయం చేసే చేతులు సున్నా
పాప భీతితో మాత్రం
దేవుని హుండీకి చేరే నజరానా
గుడిమెట్లపైనే ఆకలి చూపుల హైరానా

హుండీలో నక్కిన నోటు
చేరునా ఆకలి కడుపుల వరకూ
మనష్యుల్ని మరచిన మనసులకు
మనుషులు చేసిన దేవుళ్ళకే అగ్ర
తాంబూలం
సిగ్గుచేటు..!

– మహబూబ్ బాషా చిల్లెం



## స్వాతంత్ర సమరయోధులు నెల్లూరి రామయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామ నాగేశ్వరరావు..



పాలేరు డిసెంబర్ 26 ( ప్రజా పాలన ప్రతినిధి): నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర సమరయోధుడు నెల్లూరి రామయ్య, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు. నల్లమల్ల వెంకటేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, దండా పుల్లయ్య, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు, చింత నిప్పు సైదులు, తదితరులు పాల్గొన్నారు..

## దుర్గం చెరువులో వైఎస్సార్ టిపి జెండా కార్యక్రమం





వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజా పాలన : రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ టిపి జండా ఎగరవేయడం ఖాయమని జిల్లా వైఎస్ఆర్ టిపి అధికార ప్రతినిధి కావలి వసంత్ కుమార్ అన్నారు. సోమవారం మోమిన్ పెట్ మండల పరిధిలో గల దుర్గం చెరువు గ్రామంలో వైఎస్ఆర్ టిపి జండా కార్యక్రమాన్ని మోమిన్ పెట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇసాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన తిరిగి తేవడానికి వైఎస్ షర్మిల ప్రజాప్రస్థాన పాదయాత్ర చేపట్టిందని తెలిపారు. ఎండనకా వాననకా 3500 కి.మీ పాదయాత్ర చేపట్టిందని వివరించారు. ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఎత్తిచూపుతున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిల పాలన కొనసాగించనున్నారని జోస్యం చెప్పారు. దుర్గంచెరువు గ్రామంలో ఇంటింటికి వైఎస్ఆర్ టి పి జెండాను చేరవేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ టిపి అధ్యక్షుడు మామిడి సంగమేశ్వర్ యువజన సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శశివర్ధన్ వికారాబాద్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి రాఘవరెడ్డి మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు రాజు నాయక్ నాయకులు కార్యకర్తలు దుర్గం చెరువు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ప్రధాన అజెండా



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 26, ప్రజాపాలన: ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ప్రధాన అజెండా అని ఓట్లు,సీట్లు కమ్యూనిస్ట్ లకు ప్రామాణికం కావని, భారత కమ్యూనిస్టు పార్టీ చెన్నూరు నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ చెన్నూర్ మండల సమితి ఆధ్వర్యంలో పట్టణం లో అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఆయన మాట్లాడతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబరు 26 వ తేదీన ఆవిర్భవించిందని, సిపిఐ సహజ సిద్ధంగానే దేశంలో ప్రధాన భాగంగా అత్యంత ప్రగతిశీల, గర్వించదగిన ఉద్యమాలకు గొప్ప నాయకత్వాన్ని సిపిఐ పార్టీ అందించిందని అన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని, లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కై సిపిఐ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల కార్యదర్శి సమ్మయ్య, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు రాజలింగు మోతె, నాయకులు దుర్గం శంకర్ సుంకరి చందు, నేన్నెల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజానాట్యమండలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 23 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం వైష్ణవి గార్డెన్స్ లో సభాధ్యక్షుడు. జిల్లా అధ్యక్షుడు ఎం జె వినోద్ కుమార్, పి. దనేశ్వర్ ఆధ్వర్యంలో పూర్వ కళాకారుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. సోమవారం జరిగిన పూర్వ కళాకారుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఎం జగ్గరాజు, గాయకుడు జగన్, పి ఏ దేవి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గరాజు మాట్లాడుతూకాళ్ళకు గజ్జగట్టి డప్పు సంకనవేసుకుని ప్రతి గుడిసె గుడిసెలోవెలుగుల బాటలు వేయడం కోసం ఆటలుఆడి, పాటలు పాడి పోరాట గళాలతో భూస్వాముల పెత్తందారుల వణికించిన చరిత్ర ప్రజానాట్యమండలిదని అన్నారు. ఆటలాడివీధి నాటకోత్సవాలలో ప్రజల నిజ జీవితాలను నాటకాలుగా ప్రదర్శించి ప్రజలను చైతన్యం పరిచారనే, దొరలు భూస్వాముల ఆగడాలను పేత్తందార్ల తీరును అణచడానికి ఎర్ర జెండా పాటలై ఎద గుండెల సప్పుడైప్రజా కలలకు వారదులైన ప్రజానాట్యమండలి ప్రజా కళాకారులువాళ్ళను కలుసుకొని వాళ్ళను సత్కరించి వాళ్ళ అనుభవాలను పంచుకోవడం మన కర్తవ్యం అని హితబోధ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి పూర్వకళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని వాళ్ళ అనుభవాలను వాళ్ల సహకారాలను నవ యువ కళాకారులకు నూతన ఉత్తేజాన్ని అందిచాలని ఆయన అన్నారు. కళాకారులు గ్రామీణ జనపద యాసలో పాడిన పాటలు, పోరాట గ్రానామృతాన్ని గళం విప్పడంతో సభికులు ఉత్తేజితులైనారు. పూర్వ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు కళాకారులకు సభికులు విప్లవా భివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ జిల్లా కార్యదర్శి తులసి గారి నరసింహ, రచయిత్రి ఆనం గళ్ళ భాస్కర్, ఉ మ, కంబాలపల్లి ఇస్తారి, అంజయ్య ,జానీ, పి .యాదగిరి , సిహెచ్ మల్లేష్ ,ఏ.గణేష్, నీరటి మల్లేష్, జంగయ్య, పుష్ప, శ్యామల, శారద, యశోద, చేతల్ల జంగయ్య, ఆలంపల్లి నరసింహ్మా, రాములు దాదాపు 300 మంది కళాకారులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు.

## ఆసిఫాబాద్ కవుల సంఘం 12వ వార్షికోత్సవం



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 26 (ప్రజా పాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం ఆసిఫాబాద్ కవుల సంఘం12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టావధానం కార్యక్రమం ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రముఖ కవి, రచయిత, అష్టావధాని, మాడుగుల సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పృచ్ఛక వర్గము నిషేధము సమస్య రేవతి, దత్త పది జయశారది గొల్లపల్లి బ్రహ్మయ్య, శ్రీరామ్ సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, మహేందర్, ఇందారపు మధుకర్ శర్మలతో నిర్వహించిన అష్టావధానం కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రముఖ కవి గోడు రచయిత స్వర్గీయ డాక్టర్ వనపర్తి తిరుపతి స్మరక సాహితీ పురస్కారమును ప్రముఖ పద్మ కవి ఎర్రోజు జయ సారధికి ప్రధానం చేసి శాలువా జ్ఞాపకతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకాశం గౌరవ అధ్యక్షుడు గుర్రాల వెంకటేశ్వర్లు, వ్యవస్థాపకులు నల్లగొండ రమేష్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కృష్ణమా చారి, చిలుకూరి రాధాకృష్ణ చారి, కిల్లి వెంకట్రావు,ఢిల్లీ విజయ్ కుమార్, రాజన్న, నాగోరావు, సరిత, జ్యోతి, హరిప్రియ,జ్యోతి, శ్రీదేవి, మాయ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి రావడానికి మహిళలు ముందుకు రావాలి

**బిజెపి రాష్ట్ర మోర్చా అధ్యక్షురాలు గీతా మూర్తి**






ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 26 (ప్రజాపాలన,ప్రతినిధి) : బిజెపి పార్టీ అధికారంలో రావడానికి మహిళలందరూ ఏకం కావాలని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొమురం వందన అధ్యక్షతనలో జరిగిన కార్యవర్గ సమావేశానికి గీతా మూర్తి, జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గీతా మూర్తి, శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళ సాధికారత కొరకై దేశంలోనే ప్రథమ పౌరురాలు ద్రౌపతి మురుము ను రాష్ట్రపతిగా గుర్తించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అత్యున్నతమైన ఆర్థిక శాఖ మంత్రి ఒక మహిళకు ఇవ్వడం ఇది కేవలం బిజెపి పార్టీకే సాధ్యమైందన్నారు. 11 మంది మహిళా మంత్రి పదవిని ఇచ్చిన ఘనత బిజెపి పార్టీ అని "బేటి బచావో బేటి పడావో" అనే నినాదంతో మహిళలకు వెన్నుండి నడుపుతుంది బిజెపి పార్టీ. కొమరం భీమ్ జిల్లా మహిళలందరూ భీమ్ వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సెర్ల మురళీధర్, శ్రీశైలం, కృష్ణకుమారి, ఆత్మారాం నాయక్, కొలిపాక కిరణ్, కుసుమ విజయ, సొల్లు లక్ష్మి,గణేష్, రాణి, మౌనిక, లక్ష్మి,జ్యోతి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆసిఫాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ లిమహిళా మోర్చా జీల్లా అధ్యక్షురాలు కుమ్మరం వందనాఅధ్యక్షతన కొమరం భీం జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంనికి విచ్చేసిన బిజెపి లిలిరాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి గీత మూర్తి గారు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ గారు.వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో మహిళ సాధికారకొరకై దేశంలోనే ప్రధమ పౌరురాలుగా ద్రౌపతి మురుము గారిని రాష్ట్రపతి గా గుర్తించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అత్యున్నతమైనటువంటి ఆర్థిక శాఖ మంత్రి ఒక మహిళకు ఇవ్వడం ఇది కేవలం భారతీయ జనతా పార్టీకే సాధ్యమన్నారు11 మంది మహిళ మంత్రి పదవిని ఇచ్చినటువంటి ఘనత బిజెపి పార్టీనిలిబేటి బచావో బేటి పడావో లి అనే నినాదంతో మహిళలకు వెన్నుండి నడుపుతున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అలాంటి భారతీయ జనతా పార్టీలో ఉన్నటువంటి కొమురం భీం జిల్లా మహిళలందరూ కొమురం భీమ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఇంకా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ చర్ల మురళి గారు, ధోని శ్రీశైలం గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆత్మారాం నాయక్ గారు, పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ గారు, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ కుసుమ విజయ, తాలూకా కన్వీనర్ సొల్లు లక్ష్మి గారు, మండల అధ్యక్షులు గణేష్ గారు, రాణి, మౌనిక, లక్ష్మి జ్యోతి మండల్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తర భారతంలో చలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 26,:త్తర భారతాన్ని చలిపులి వణికిస్తోంది. తీవ్రమైన చలిగాలులతో ఉత్తర వాయవ్య భారతం గజగజలాడుతోంది. చండీగఢ్, ఢిల్లీ, హర్యానాల్లో చలిగాలులు గడగడలాడిస్తున్నాయి. ఢిల్లీ నగరంలోనూ, హరియాణాల్లో దట్టమైన పొగమంచు కప్పేసింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో తీవ్రమైన చలిగాలులు వీస్తున్నాయి. రానున్న మరికొద్ది రోజుల పాటు నార్త్ రాజస్థాన్, పంజాబ్, హరియాణా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో చలి తీవ్రత భారీగా పెరగనున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆదివారం ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రత మూడు డిగ్రీలుగా నమోదయ్యింది. అనేక ప్రాంతాల్లో ఈ రోజు సైతం శీతల గాలులు వీచే ప్రమాదం ఉన్నదని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక చండీగఢ్ లో గరిష్ట ఉష్ణోగ్రత 11.1 డిగ్రీలుగా ఉంది. అంబాలాలో 11 డిగ్రీలు, హిసార్‌లో 10.2 డిగ్రీలు, అమృత్‌సర్‌లో 12.9 డిగ్రీలు, గంగానగర్‌లో 10.3 డిగ్రీలు, బరేలిలో 15.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు రోజుల పాటు శీతల వాతావరణం, దట్టమైన మంచుకురిసే పరిస్థితులున్నట్టు ఐఎండీ వెల్లడించింది. కశ్మీర్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతున్నాయి. కశ్మీర్ ప్రాంతం మరింత గడ్డకట్టుకుపోతోంది. సఫ్దర్‌జంగ్, రిడ్జ్, అయానగర్ ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతల కంటే మూడునుంచి ఐదు డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 5 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జనం బయటకు వచ్చేపరిస్థితి లేదు. బారాముల్లా జిల్లాలోని గుల్మార్గ్‌లో సైతం మైనస్ 5.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఏప్రిల్ 1 తర్వాత పాన్ పనిచేయదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26, :పాన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవడంపై ఆదాయ పన్ను విభాగం ఎప్పటినుంచో ప్రకటనలు చేస్తోంది. అయితే వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి ఆధార్‌తో అనుసంధానం చేసుకోని పాన్ కార్డులను పనిచేయనివిగా పరిగణిస్తామని ఆదాయపు పన్ను శాఖ శనివారం సర్క్యులర్ జారీ చేసింది. పాన్ - ఆధార్ అనుసంధానం గడువును ఐటీ శాఖ పలుమార్లు పొడిగించింది. కానీ ఈసారి మాత్రం, ఇదే లాస్ట్ ఛాన్స్ అంటూ పాన్ కార్డ్ కలిగి ఉన్న వారిని హెచ్చరించింది.ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం మినహాయింపు కేటగిరీ కిందకు రాని పాన్ కార్డుదారులు మార్చి 31, 2023 లోపు ఆధార్‌తో పాన్ కార్డ్‌ను తప్పనిసరి లింక్ చేసుకోవాలని సూచించారు. ఎవరైనా పాన్ - ఆధార్ అనుసంధానం చేసుకోకపోతే ఏప్రిల్ 1, 2023 నుంచి వారి పాన్ కార్డు పనిచేయదు అని పేర్కొంది. కనుక కచ్చితంగా పాన్ కార్డును ఆధార్ లో లింక్ చేసుకోవాలని, లేకపోతే మీరే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆదాయపు పన్ను శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. 2023 మార్చి 31వ తేదీ లోగా పాన్ - ఆధార్ అనుసంధాన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదాయ పన్ను విభాగం చెబుతోంది. ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం పాన్ - ఆధార్ అనుసంధానం తప్పనిసరని స్పష్టం చేసింది. మినహాయింపు వర్గంలోకి రాని వాళ్లంతా కచ్చితంగా పాన్- ఆధార్ లింకేజీ పూర్తి చేయాలని తేల్చి చెప్పింది. ఈసారి మిస్సయితే మాత్రం పాన్ కార్డు పనికి రాకుండా పోతుందని, అప్పుడు తాము కూడా ఏం చేయలేమని ఆదాయ పన్ను విభాగం స్పష్టం చేసింది. పాన్ - ఆధార్ లింకేజీ పూర్తి కాకపోతే, 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆ పాన్ కార్డ్ ఇన్‌ఆపరేటివ్ గా మారుతుందని ట్విటర్ తెలియజేసింది. గడువు తేదీ దగ్గరపడుతోంది కాబట్టి త్వరగా అనుసంధానం పూర్తి చేయండంటూ తన ట్వీట్‌లో ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.మే 2017లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మినహాయింపు వీరికి వర్తిస్తుంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్, మేఘాలయ రాష్ట్రాల్లో నివసిస్తున్న వారు, ప్రవాస భారతీయులు, 80 ఏళ్లు పైబడిన వ్యక్తులకు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు.పాన్ కార్డు పనిచేయకపోతే ఆదాయపు పన్ను రిటర్న్ ను దాఖలు చేయడం సాధ్యం కాదు అని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, మార్చి 30న జారీ చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. పాన్ పనిచేయకపోతే ఆదాయపు పన్ను చట్టం ప్రకారం అన్ని పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. జరిమానాలతో పాటు కొన్ని సందర్భాలలో జైలు శిక్షకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## 'శ్రీశైలం'లో రాష్ట్రపతి 'ప్రసాద్ ప్రాజెక్టు' ప్రారంభం



శ్రీశైలం/శ్రీశైలం ప్రాజెక్టు : భారత రాష్ట్రపతి ద్రౌపది మూర్ము సోమవారం శ్రీశైలం వచ్చారు. నంది సర్కిల్ సమీపంలోని టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్లో రూ.43.08 కోట్లతో నిర్మించిన ప్రసాద్ ప్రాజెక్టును ప్రారంభించారు. తొలుత ఆమె శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. రాష్ట్రపతికి శేష వస్త్రాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాల జ్ఞాపికను దేవాదాయ శాఖ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఇఒ లవన్న అందజేశారు. ప్రారంభోత్సవ అనంతరం శ్రీశైల క్షేత్రంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని రాష్ట్రపతి సందర్శించారు. ఆమెకు అక్కడ చెంచు నృత్యంతో గిరిజన విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం చెంచు మహిళలతో రాష్ట్రపతి ముఖాముఖి మాట్లాడారు. వారి స్థితిగతులు, జీవనోపాధిపై అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రత్యేక హెలికాప్టర్‌లో సుండిపెంటలోని హెలిపాడ్‌కు చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా తదితరులు స్వాగతం పలికారు. రాష్ట్రపతి వెంట తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఉన్నారు. శ్రీశైలం సందర్శన అనంతం వేసవి విడిది నిమిత్తం హైదరాబాద్‌కు రాష్ట్రపతి వెళ్లారు.

# సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన...అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అశ్వాపురం ( ప్రజా పాలన.): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అశ్వాపురం పంచాయితీ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ పినపక శాసనసభ్యులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో.గోగినపల్లి సైదులు 20,000/బి రూపాయల విలువ గల సిఎంఆర్ రిలీఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సూదిరెడ్డి గోపిరెడ్డి,మండల యువజన విభాగం ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్,గొల్లగూడెం గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు పసుల శివకృష్ణ యాదవ్,మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండగా టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు తీసుకొచ్చారని వాటిలో భాగంగానే కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, రైతుబంధు పేదవారి కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని అందజేయడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా చెప్పారు.

# జన్నారం అటవీ డివిజన్లో ఇదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



జన్నారం, డిసెంబర్ 26, ప్రజాపాలన: ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం అటవీ డివిజన్లో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా పెట్రేగిపోతుంది అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ఖానాపూర్ నియోజకవర్గ జన్నారం మండలంలోని కవ్వాల్ అటవీ ప్రాంతం, వాగులు, గోదావరి నది, ప్రవహిస్తున్నాయి. ఈ అటవీ ప్రాంతం వాగులు నదుల్లో పుష్కలంగా ఇసుక ఉండడంతో ఇసుక మాఫియా ఇసుక కాజేసేందుకు చేసేందుకు రంగంలోకి దిగింది. తొలిత అభివృద్ధి పనులతో పేరుతో ఇసుక మాఫియా అధికారులను మజ్జిగ చేసుకుని ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టవలసిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు నిద్ర నటిస్తున్న తో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు గతంలో ట్రాన్స్పోర్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదులు అందుకున్న ట్రాన్స్పోర్ట్ పోలీసులు వరుసగా దాడులు చేయడంతో కొద్ది కాలం పాటు జన్నారం అటవీ డివిజన్లో ఇసుక అక్రమ రవాణా ఆగిపోయింది. గత కొద్ది నెలలుగా జన్నారం అటవీ డివిజన్లో ఇసుక అక్రమ రవాణా భారీగా కొనసాగుతుంది. జన్నారం మండలంలో అటవీ ప్రాంతం, వాగులు, నదులు నుండి భారీ స్థాయిలో ట్రాక్టర్ల ద్వారా రహదారి గుండా అక్రమంగా ఇసుక రవాణా తరలిపోతుంది. అదేవిధంగా మండలంలోని కలమడుగు, ధర్మారం, బాదంపల్లి, పొనకల్, గ్రామాల నుండి ఇసుక భారీ స్థాయిలో ఇతర జిల్లాలకు మండల కేంద్రానికి అక్రమ రవాణా కొనసాగుతుంది. మండలంలోని కొన్ని గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా చేసి డంపులు గా నిల్వ ఉంచుతున్నారు. అభివృద్ధి పనుల పేరుతో ట్రాక్టర్ యజమానుదారులు తీసుకుంటున్న ఇసుక మాఫియా ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తీసుకెళ్తున్నారు. ఇసుక అదనంగా తీసుకెళ్లేందుకు రెవెన్యూ, అటవీ శాఖ, మైనింగ్ శాఖ, పోలీసుల శాఖలకు సుఖ మాఫియా భారి నారజానలు అందిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రచారానికి తగ్గట్టు ఆయా శాఖల అధికారులు ఇసుక అక్రమంగా తరలిపోతున్న అటువైపు కన్నెత్తి చూడడం లేదు. రోజు రోజుకి పెరిగిపోతున్న ఇసుక మాఫియా ఆగడాలను భరించలేక ఇటీవల మండలంలోని గ్రామాల ప్రజలు ఇసుక ట్రాక్టర్లకు అడ్డం తిరిగి వాటిని పట్టుకొని అటవీ అధికారులకు అప్పగించిన పై స్థాయి అధికారుల అండతో వెంటనే విడుదల చేయడం జరుగుతుంది. స్థానిక అధికారులు ప్రతిరోజు వందల సంఖ్యలో జన్నారం అటవీ డివిజన్ నుండి ఇతర జిల్లాలకు అక్రమ ఇసుక ఎలా వెళుతుంది, అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా రాత్రిపూట నిరంతరం ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిపోతున్న ఇసుక రవాణాకు అడ్డుకట్టు వేయాలని జన్నారం ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణాపై అటవీ శాఖ, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ, సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలుపుతున్నారు. మండల అటవీ డివిజన్ లలో అక్రమంగా ఇసుక రవాణా అవుతున్నట్లు సమాచారం తెలిస్తే తక్షణమే సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ, అటవీశాఖ, మైనింగ్, పోలీస్, శాఖ అధికారులు అంటున్నారు.

# ఈడికి లొంగే ప్రసక్తే లేదు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్




వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజా పాలన : నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇన్వెస్టిగేషన్ సంస్థలతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2022 వరకు 3500 ఈడి రైట్స్ చేయించారన్నారు. నిజ నిర్ధారణ అయినవి కేవలం 23 కేసులు మాత్రమేనని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్పొరేటర్లకు తాకట్టుపెట్టి భారత ఆర్థిక వ్యవస్థను అప్పుల కుప్పగా మార్చాలని ధ్వజమెత్తారు. నీరో మోదీ అదాని అంబానీలకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జోష్యం చెప్పారు. 1980 సంవత్సరంలో రిలీజ్ అయిన దివార్ సినిమాలో అమితాబచ్చన్ నా దగ్గర డబ్బు అధికారం అనుచర గణం ఉంది అని రిషికపూర్ తో చెప్పాడన్నారు. రిషి కపూర్ మాత్రం నా దగ్గర అమ్మ మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఎవరైతే అహంకారంతో విర్రవీగితే వారికి పతనం తప్పదని హెచ్చరించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అని ఘంటాపథంగా చెప్పారు. మోడీలను కేడీలను ఈడీలను నిర్భయంగా చట్టపరంగా ఎదుర్కొంటామని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా నిర్మలా సీతారామన్ 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని చెప్పారని అన్నారు. బిజెపిని విమర్శిస్తే ప్రతిపక్ష పార్టీలపై ఈడి దాడులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని ఇబ్బందుల పాలు చేసేందుకు ఈడీ రైడ్ చేయించడం అవివేకం అని ఘాటుగా స్పందించారు. ఏ ఇన్వెస్టిగేషన్ సంస్థకు భయపడం ఎందుకంటే మేము ఏ తప్పు చేయలేదని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఘనంగా సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం



చేవెళ్ల డిసెంబర్ 26, (ప్రజాపాలన): చేవెళ్ల మండలకేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఎం ప్రభు లింగం హాజరై, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి, నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండాను ఎగరవేశారు. అనంతరం కేకు కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికి ఒకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ కొనసాగుతున్న అతి కొద్ది రాజకీయ పార్టీలలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రముఖమైనది అని 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో స్థాపించబడిందని ఇప్పటికి 97 వసంతాలు పూర్తిచేసుకుని 98వ ఏట అడుగుపెడుతుందని ఆయన అన్నారు ప్రపంచ పరిణామాలు గమనిస్తే వామపక్ష పార్టీలకు ప్రత్యేకించి సిపిఐ కు మంచి రోజులు రాబోతున్నట్లు ఆయన అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కను సన్నల్లో దేశాన్ని తిరుగమనంలోకి తీసుకెళు ందని భిన్నత్వంలో ఏకత్వానికి మారుపేరైన భారతదేశంలో విభజన తీసుకొస్తుందని లౌకిక దేశమైన భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు కుట్రలు పన్నుతుందని కార్పొరేట్లకు ఒకరిద్దరికి దేశ సంపద ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతుందని వ్యవసాయాన్ని సైతం కార్పోరేట్లకు కట్టబెట్టే చట్టాలను తీసుకురాగా రైతుల వీరోచిత పోరుతో మోడీ వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ చైర్మన్ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బుల్ గీత పని వాళ్ళ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ రాములు గౌడ్ లక్ష్మణ్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి డి మల్లేష్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ బిఓసి మండల నాయకుడు శ్రీను మేస్త్రి రాములు మేస్త్రి రఘు మహేందర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల మాధవి సాయిలమ్మ విజయమ్మ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30 తేదీ న బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గగనం మంతప్ప మాట్లాడుతూ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సంఘం ఈనెల 30న ఆవిర్భవించి 20. వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, 21వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమమును గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయివరకు,తెలంగాణలో ఆవిర్భావ దినోత్స వాన్ని ఒక పండగలా జరపాలని ఆయన అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ, మండల, తాలూకా, జిల్లాలలోని హక్కుల పోరాట సమితి వివిధ ప్రాంతాల సంఘ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, మేధావులు, కుల పెద్దలు, యూత్ ఫెడరేషన్ యువకులు విద్యార్థులు మేధావులు యావత్ నాయకులు బేడ బుడగ జంగాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మీ గ్రామాలలో, మండలాల్లో, జిల్లాకేంద్రాలలో ఉన్న కమిటీ హల్ భవనం ముందు, సంఘ బోర్డుల దగ్గర ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా సంఘంలో ఉత్తమమైన సేవలు అందించి, అమరులైనటువంటి నాయకులకు ఐదు నిమిషాలు మౌనం పాటిస్తూ ఈ కార్యక్రమాలను జరపాలని ఆయన పిలుపునిచ్చారు.

# శంకరపట్నం భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం



శంకరపట్నం డిసెంబర్ 26 ప్రజాపాలన రిపోర్టర్: భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆద్వర్యంలో సోమవారము నిర్వహించారు. శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, కొత్తగట్టు, తాడికల్ గ్రామాల్లో సి.పి.ఐ జెండాను ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ దేశంలో గత 97 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలు పెరగని పోరాటాలు నిర్వహించిందని పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, కొత్తగట్టు గ్రామ సిపిఐ కార్యదర్శి జాన పట్ల దేవయ్య, తాడికల్ గ్రామ సిపిఐ కార్యదర్శి వెంకటేశు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఎండి బాదుల్లా, పార్టీ నాయకులు పిట్టల తిరుపతి, శ్రీనివాస్, రాజు, రవి, హైదర్, సదయ్య రాజు, పోచయ్య ,నాగూరు కన్నయ్య మరియు పార్టీ కార్యకర్తలు కూలీలు రైతులు పాల్గొన్నారు

## అన్నదాతకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కందాల..



పాలేరు డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): పాలేరు పాతకాలవ 26వ నంబరు తూము నుండి మంద్రాజుపల్లి కొత్తూరు వరకు కాలువ. పూర్తిగా పూడిపోయి కొత్తూరు కింది భాగం రైతుల ఫైర్లకు నీరు రాకపోవడంతో. నానా ఇబ్బందులు పడుతున్న విషయం. నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. ఉన్నాం బ్రహ్మయ్య,గారు మరియు ఎంపీపీ వజ్జా రమ్య, గారి ద్వారా పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి,గారి దృష్టికి తీసుకువెళ్లగా తన సొంత ఖర్చులతో. పొక్లెన్ ద్వారా కాలువ పూడిక తీత పనులను నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, మరియు రైతుల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు.కార్యక్రమంలో సురపనేని రామకృష్ణ, వజ్జా శ్రీనివాసరావు, ఆళ్లగడప రాఘవులు, వజ్జా రామారావు, కిలారు ప్రసాదు, నెల్లూరి రామారావు, నెల్లూరి వెంకటయ్య, పాల్గొన్నారు

# ఫైనల్లో గణేష్ యూత్ కప్పును గెలుచుకున్న బూర్గంపాడు టీం



బూర్గంపాడు (ప్రజా పాలన.): ఈనెల .23న రేగా కాంతారావు చేతులమీద ,ప్రారంభించిన గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది. ఫైనల్స్ కి చేరుకున్న,గాంధీనగర్ గణేష్ లైన్స్ యూత్ ,బూర్గంపాడు టీం తో హోరా హోరీగా, తలబడగ, 2పరుగులు తేడాతో బూర్గంపాడు టీం ఘనవిజయం సాధించింది, 2 ప్లేస్ గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ నిలిచింది. యువతలో మంచి జోష్ నింపుతూ సక్సెస్ గా ముందుకు దూసుకుపోతున్న గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ ఎన్నో మంచి కార్యక్రమంలో చేస్తూ యువతను మంచి మార్గంలో నడపాలని వారి టాలెంట్ ని ప్రతివక్కరు ఉపయోగపరుచుకోవాలని కప్పు నిర్వాహకులు అన్నారు. క్రీడలు శరీర దేహదారుఢ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. మరల .26 తరికున మళ్ళీ గాంధీనగర్ గణేష్ లయన్స్ యూత్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కప్ నిర్వహకులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా టియూడబ్ల్యూజే జిల్లా మహాసభల వాల్ పోస్టర్ విడుదల



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :ఈ నెల 30 వ తేదీన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్ లోని కల్వకోలు లక్ష్మీ దేవమ్మ గార్డెన్స్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా జయప్రదం చేయాలంటూ జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతులమీదుగా జిల్లా మహాసభల గోడపత్రిక విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గాధం రమేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ చెరుకూరి మహేందర్ , హరి కిషన్ రెడ్డి , జిల్లా కోశాధికారి చెరుకూరి రాజూ , నియోజకవర్గ అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ , సందీప్ , అశోక్ , తెంజు అధ్యక్షుడు పి. వెంకటేష్ , కార్యదర్శి రవి,ట్రెజరీ పి. సుదర్శన్ , తెంజు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పి. క్రాంతి కుమార్ , లక్ష్మయ్య , దశరథ, పసునూరు వెంకటేష్ , చెరుకూరి మల్లేష్ , యాద కృష్ణ , నాగేష్ , దశరథ , సురమోని బాబు , రాఘవేందర్ , నరేందర్ రెడ్డి , కార్తిక్, మహేందర్ రెడ్డి , రాం చందర్ , తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాలమాని ఆవిష్కరణ




ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రజా పాలన క్యాలెండర్ ను ఇబ్రహీంపట్నం జర్నలిస్టుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తూ తన వంతు కర్తవ్యం గా కృషి చేస్తున్నాయని, ప్రజాస్వామ్యం లో నాలుగవ పిల్లర్ గా పనిచేస్తున్న పాత్రికేయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే జిల్లా కార్యదర్శి గాదం రమేష్, ఇబ్రహీంపట్నం నియోజవర్గ అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ, జిల్లా జాయింట్ సెక్రెటరీ చెరుకూరు మహేందర్, జిల్లా కోశాధికారి చెరుకూరి రాజు, హరికృష్ణ రెడ్డి, పసునూరు వెంకటేష్, చెరుకూరి మల్లేష్, సందీప్, అశోక్, తెంజు అధ్యక్షుడు పి. వెంకటేష్ కార్యదర్శి రవి, ట్రెజరీ పి. సుదర్శన్ తెంజు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పి. క్రాంతి కుమార్, లక్ష్మయ్య, దశరథ. సురేందర్, కృష్ణ, నగేష్, దశరథ, సురముని బాబు, రాఘవేందర్, నరేందర్ రెడ్డి, కార్తీక్, మహేందర్ రెడ్డి, రామచందర్ డియా మిత్రులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన రమేష్ రాథోడ్



జన్నారం, డిసెంబర్ 26, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోనీ చింతగూడ, రోటి గూడ, తిమ్మాపూర్, గ్రామాల్లోని బాధిత కుటుంబాలను ఖానాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ నేత రమేష్ రాథోడ్ పరామర్శించారు. సోమవారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన మంచిర్యాల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు అజ్మీర బద్రీ నాయక్ తండ్రి అజ్మీర శంకర్ నాయక్, రోటి గూడ గ్రామానికి చెందిన జన్నారం మండలం మోర్చా అధ్యక్షురాలు గాజుల సుగుణ భర్త గాజుల సత్తయ్య భరోసా కనిపిస్తూ నేనున్నానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల మరణించిన ఉప్పు బుచ్చయ్య కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న బల్లికొండ బుచ్చన్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వెంకన్న మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. జన్నారం మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన వకల్ ఆయుర్వేదిక డాక్టర్ యూసుఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం కల్పించి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోలిచంద్ జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, నాయకులు మధు సుధన్ రావు, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బోడ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పు చంద్ర శేకర్, ఖానాపూర్ నియోజకవర్గ ఐటీ సెల్ కో కన్వీనర్ బూరగడ్డ జగన్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు కొండపల్లి మహేష్, మండల బిజెపి ఐటీ సెల్ కో కన్వీనర్ బూడ గంగాధర్ బీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఆకుల శివ తపాలాపూర్ బూత్ అధ్యక్షుడు బండి రాజన్న బీజేపీ నాయకులు ముదేళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో ఆర్ఆర్ఆర్ సిల్వర్ ప్యాలెస్ ప్రారంభం



మధిర డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుమధిరకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు ఆధ్వర్యంలో విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ సిల్వర్ ప్యాలెస్ ను పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త రంగా వెంకటేశ్వర్లు ఈరోజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఆర్ ఆర్ సిల్వర్ ప్యాలెస్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ మేలైన వస్తువును ప్రజలకు అందిస్తూ అభివృద్ధిలో ముందుకెళ్లాలని వారు తెలిపారు. విజయవాడలోని ఎఫ్ ఎం ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్ (జై హింద్ మార్కెట్ ప్రక్కన) లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు**





బోనకల్, డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రద చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం రాత్రి సుమారు 100 మందితో సిపిఎం సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో దొండపాటి మాట్లాడుతూ ఈనెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు పడుతున్న కష్టాల గురించి అదేవిధంగా వారి సమస్యల పరిష్కారం కోసమే ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు గిట్టుబాటు ధర, కనీస వేతనం, ఉపాధి హామీ విద్యా ,వైద్యం, లాంటి కనీస సౌకర్యాలు అందడం లేదని, ప్రపంచంలో భారతదేశం ఆకలి సూచిలో ఉన్నదని, వ్యవసాయ రంగంలో సన్నా, చిన్నకారు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వ విధానాల వలన రైతులు వ్యవసాయం చేయలేని స్థితిలో అప్పుల పాలే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత దుర్భరంగా ఉన్నదని తెలియజేశారు. రైతుల సమస్య పరిష్కారానికే వ్యవసాయ కార్మిక సంఘం కృషి చేస్తుందని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి తగిన చర్యలు జరిపి మార్గాన్ని నిర్దేశించుకోవడానికి ఈ మహాసభ జరుగుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున మహాసభలకు వ్యవసాయ కూలీలు, రైతులు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం, చెన్నా లక్ష్యాద్రి, మాజీ సర్పంచ్ భూక్యాజాలు, గద్దె రామారావు, వార్డు మెంబర్ ఉప్పర శ్రీను, బొబ్బిలపాటి రాజు, బాధావత నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను,గ్రామంలోని వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## షాబాద్ ప్రభుత్వ పాఠశాలకు రూ. 25 లక్షలతో బెంచీల పంపిణీ



ప్రజాపాలన షాబాద్ :షాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక జెడ్పిటీసీ పట్నం అవినాష్ రెడ్డి చేయూత ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 27 న తన జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మాయిల్ కింద రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ స్పూర్తితో పట్నం అవినాష్ రెడ్డి అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సుమారు రూ. 25 లక్షల స్వంత నిధులతో 600 బెంచీలను అందిస్తున్నారు. గిఫ్ట్ ఏ స్మాయిల్ కింద కేటీఆర్ స్పూర్తితో పట్నం అవినాష్ రెడ్డి వితరణ సాగుతుండగా, షాబాద్ లోని %గ్జూష్ట్రం దీశీఎం% పాఠశాలలో తీగల అనిత రెడ్డి,అతిథులుగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ మంత్రి, ఎంఎల్సీ పట్నం మహేందర్ రెడ్డి, శంబిపూర్ రాజు, ఎంఎల్ఏలు యాదయ్య,నరేందర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, మహేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ మనోహర్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీరామ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.


## క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు ఆశయాలను నెరవేర్చాలి: చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి





వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజా పాలన : చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. నవాబుపేట మండల పరిధిలోని చిట్టి గడ్డ గ్రామంలో పాస్టర్ ఆధ్వర్యంలో చర్చిలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. ఆనందోత్సాహాలతో పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. యేసు ప్రభువు దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో వేడుకగా జరుపుకోవాలని కోరారు. చిట్టిగిద్ద గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్బంగా సంబరాలను ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి తినిపించారు. ప్రతీ ఒక్కరు అన్నిమతాలను గౌరవిస్తూ సమాజంలో ముందుకు సాగాలన్నారు. దైవ చింతనతో మనిషికి చెడు దరిచేరదని ఆయన అన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలో చిగుళ్లపల్లి మైదానంలో నిర్వహిస్తున్న అతిరుద్ర మహా యజ్ఞ సప్తాహం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యుడు తాండూరి రాజు జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద రెడ్డి కోటి గారి శివరాజ్ లతో కలిసి యజ్ఞానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద రెడ్డితో మాట్లాడుతూ పార్టీ పురోగతి గురించి ఆరా తీశారు. భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కోఆర్డినేటర్ రాములు ముదిరాజ్, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులు, గోదాములను ఆకస్మిక తనిఖీ :వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల





వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజాపాలన : ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధర దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గల చౌక ధర దుకాణాన్ని, వికారాబాద్ పట్టణంలోని పౌరసరఫరాల గోదామును పరిగి మండలంలోని నస్కల్, సయ్యద్ పల్లి గ్రామాలలో గల చౌక ధర దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో నిర్వహించే స్టాక్ రిజిస్టర్, స్టాక్ తెలిపే బోర్డులను, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారము ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ వివరాలు పరిశీలించారు. ఒక్కొక్క షాపులో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులందరికీ సకాలంలో రేషన్ బియ్యం అందించాలని సూచించారు. పౌరసరఫరాల గోదాంలో గల తూకం యంత్రాన్ని స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించినారు. డీలర్లకు సకాలంలో కమిషన్ డబ్బులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సయ్యద్ పల్లి గ్రామంలో రేషన్ దుకాణాన్ని రైతు వేదికలో నిర్వహించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వేరే స్థలానికి మార్చాలని సూచించారు. చౌక ధర దుకాణంలో స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు లేకపోవడం పట్ల సంబంధిత డీలర్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. అనంతరం సయ్యద్ పల్లి గ్రామంలోని క్రీడా ప్రాంగణాన్ని, హరితహారం నర్సరీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. క్రీడా ప్రాంగణం, నర్సరీ నిర్వహణ బాగుందని ప్రశంసించారు. తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, వికారాబాద్ తహసిల్దార్ వాహేదా ఖాతూన్, పరిగి తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో శేషగిరి శర్మ, పౌరసరఫరాల శాఖ డీటీలు కార్తీక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుగుణమ్మకు విప్లవ జోహార్లు

**సీపీఎం మండల నాయకులు అమనగంటి వెంకటేష్**



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి: సీపీఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ గడ్డం సుగుణమ్మ మరణం పార్టీకి తిరనిలోటని సీపీఎం మండల నాయకులు అమనగంటి వెంకటేష్ అన్నారు ఇబ్రహింపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్ వల్ల మాతృమూర్తి సుగుణమ్మ మరణించారు. అమే మృతదేహంపై సీపీఎం పతాకాన్ని కప్పి నివాల్లర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సుగుణమ్మ భూమి కోసం, భుక్తి కోసం, శ్రామిక వర్గాల విముక్తి కోసం, పటేల్ పెత్తందార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పాల్గొన్నరని అయన అన్నారు. అమే అకాలమరణం చాలా బాధాకరం అని మరణం సీపీఎంకి తీరని లోటని అయన కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు తెలిపారు. అంత్యక్రియల్లో మాజీ వైస్ ఎంపిపి కొమ్మిడి శేఖర్ రెడ్డి, సీపీఎం నాయకులు చెరుకూరి నరసింహ, అశోక్, నర్సింహ, యాదయ్య, బాలరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**








వికారాబాద్ బ్యూరో 26 డిసెంబర్ ప్రజా పాలన : లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయం సాధిస్తారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ సబితా ఆనంద్ ఆధ్వర్యంలో వికారాబాద్ మండల, పట్టణ పరిధిలో గల ఉత్తమ మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ బహుమతులను వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అందజేశారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన ప్రజ్వలన అనంతరం వందేమాతరం గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లోని నైపుణ్యతను గుర్తించి వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో కృషి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ప్రేరణ కల్పిస్తూ సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ దశ అత్యంత ప్రాముఖ్యమైనదని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాలను గుర్తించుకొని, కష్టమైన ఇష్ట పడి చదువాలని హితవు పలికారు. మీ జీవితాలను మీరే చక్కదిద్దుకొని చెడు వ్యసనాలకు గురి కాకుండా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. వికారాబాద్ లోని పాఠశాలలు కళాశాలల్లో ఉత్తమ మార్కులు సాధించిన 354 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ట నోల్ అధికారి శంకర్ వికారాబాద్ మండల ఎంఈఓ బాబు సింగ్ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి శివారెడ్డి పెట్ పిఎసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యంరెడ్డి కౌన్సిలర్లు లంకా పుష్పలత రెడ్డి చిట్యాల అనంతరెడ్డి హెరే కార్ సురేష్ గోపాల్ ముదిరాజ్ జిల్లా రైతుబంధు అధ్యక్షుడు పాతూరు రాంరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి మండల పరిషత్ అధికారి మల్గ సత్తయ్య ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలురు మైనారిటీల చేరికలు: జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 25 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి నివాసంలో పలువురు ముస్లిం సోదరీ సోదరీమణులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ కోవా లక్ష్మి, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు సమక్షంలో పార్టీ కండువాను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోటౌన్ ప్రెసిడెంట్ హైమద్,నిషార్, నజీర్, ముస్లిం సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా.విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది.ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు ఎఫ్2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది.రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉ ఒడటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది.మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.జయం రవి భూమి సినిమాలో కూడా రాశి చివరి నిమిషంలో క్విట్ అయ్యింది. శర్వానంద్ సిద్ధార్థ్ కలిసి చేసిన మహా సముద్రంలో కూడా రాశి ఖన్నా హీరోయిన్ గా చేయాల్సి ఉన్నా కాదనుకుంది.సూపర్ స్టార్ మహేష్ సర్కారు వారి పాటలో కూడా ముందు రాశి ఖన్నాని అనుకోగా మేకర్స్ మాత్రం కీర్తి సురేష్ ని ఫిక్స్ చేశారట. ఒకవేళ రాశి ఖన్నా మిస్ అయిన ఈ సినిమాలన్ని చేసి ఉంటే ఆమె రేంజ్ వేరే లెవల్లో ఉండేదని మాత్రం చెప్పొచ్చు.

## బ్రేకప్ అంటూ దుష్ట ప్రచారం చేసిందెవరు?



గత కొంతకాలంగా బాపు బొమ్మ స్నేహ కాపురంలో కలతల గురించి మీడియాలో నిరంతరం కథనాలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. యువకథానాయకుడు అందగాడు అయిన ప్రసన్నను పెళ్లాడిన స్నేహ తన భర్త నుంచి దూరంగా ఉంటోందని ఈ జంట విడిపోయారని కూడా కథనాలు వెలువడ్డాయి.అయితే అదంతా తప్పుడు ప్రచారం అని నిరూపిస్తూ తాజాగా స్నేహ- ప్రసన్న జంట లేటెస్ట్ ఫోటోషూట్ తో క్లారిటీనిచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఫోటోషూట్ లో 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అనే పదానికి మీనింగ్ ఈ జంట అని నిరూపించింది.ప్రసన్న బ్లాక్ బ్లేజర్ లో ఎంతో స్మార్ట్ గా కనిపిస్తుంటే.. స్నేహ పింక్ ఫ్రాక్ లో ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది.ఈ ఫోటో షూట్ ని రియల్ యాక్ట్రెస్ స్నేహ ఇన్ స్టా గ్రామ్ లో అధికారికంగా పోస్ట్ చేయడంతో ఈ జంట మధ్య కలతలు అంటూ ప్రచారం చేసిన వారికి చెక్ పెట్టినట్టయింది.నువ్వు పర్ఫెక్ట్.. అది నేను చూశాను. ఐ లవ్ యు ఎప్పటికీ.. ఆ తర్వాత నువ్వు పర్ఫెక్ట్ గా లేవు. అయినా నేను నిన్ను అంతకుమించి ప్రేమిస్తున్నాను! అంటూ క్రిప్టిక్ గా తన వ్యాఖ్యను జోడించింది స్నేహ.కపుల్ షూట్.. జేమ్స్ బాండ్ .. లవ్ యువర్ సెల్ఫ్.. బీ యు అంటూ హ్యాష్ ట్యాగులను జోడించింది స్నేహ. ప్రస్తుతం స్నేహ నర్మగర్భ వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చనీయాంశమయ్యాయి. అయితే ఆలు మగల నడుమ ప్రేమాప్యాయతలు చెక్కు చెదరలేదని తాజా ఫోటోషూట్ చెబుతోంది.

## మాస్ రాజా మళ్లీ ట్రాక్ లోకి వచ్చేస్తున్నాడా?




మాస్ మహారాజా రవితేజ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'తో రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చాడు. 'పెళ్లి సందడి' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కన్నడ సోయగం శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్ గా నటించింది అనడం కంటే తనదైన మార్కు డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసింది అని చెప్పడం కరెక్టేమో. త్రినాథరావు నక్కిన డైరెక్ట్ చేసిన ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించారు.వరుస ఫ్లాపుల తరువాత 'క్రాక్' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకుని సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేసిన మాస్ మహారాజా ఆ తరువాత బ్యాక్ టు బ్యాక్ ధమాకా రామారావు ఆన్ డ్యూటీ వంటి సినిమాలతో ఫ్లాప్ డిజాస్టర్లని సొంతం చేసుకున్నాడు. వరుస ఫ్లాపుల తరువాత రవితేజ నుంచి యాక్షన్ కామెడీగా రూపొందిన 'ధమాకా' వస్తుండటంతో అభిమానులు ఈ మూవీపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది.ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే డివైడ్ టాక్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ టాక్ తో సంబంధం లేకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ మాస్ యుఫోరియాని సృష్టిస్తూ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా వసూళ్ల వర్షం కురిపిస్తూ మాస్ రాజా సత్తా ఏంటో నిరూపిస్తోంది.రవితేజ డ్యుయెల్ రోల్ లో నటించిన ఈ మూవీ టాక్ కు సంబంధం లేకుండా ఫస్ట్ డే షాకింగ్ ఓపెనింగ్స్ ని రాబట్టి ఆశ్చర్యపరిచింది. మొదటి రోజు భారీ వసూళ్లని రాబట్టి రవితేజ కెరీర్ లోనే భారీ స్థాయి వసూళ్లని రాబట్టిన మరో మూవీగా నిలిచింది.ఏపీలోని ప్రధాన సిటీస్ అయినటువంటి తిరుపతి రాజమండ్రి కాకినాడ ఏలూరు సిటీ విజయవాడ సిటీస్ లలో హౌస్ ఫుల్స్ అవుతూ వస్తోంది. తెలంగాణ లోని సింగిల్ స్క్రీన్ లలోనూ హౌస్ ఫుల్స్ అవుతూ ఇదే జోరుని చూపిస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.ఫస్ట్ రోజు ఏ జోరుని చూపించిందో రెండవ రోజు కూడా అదే కంటిన్యూ చేస్తూ వస్తోంది.

# 100 మందికి బంపర్ ఆఫర్!



'అర్జున్ రెడ్డి'తో టాలీవుడ్ సెన్సేషన్ గా నిలిచిన రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఈ ఏడాది 'లైగర్' మూవీతో బాలీవుడ్ లోకి తెరంగేట్రం చేస్తూ పాన్ ఇండియా స్టార్ ల జాబితాలో చేరాలనుకున్నాడు. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తూ కరణ్ జోహార్ చార్మీలతో కలిసి నిర్మించిన ఈ మూవీ దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ ని సొంతం చేసుకుంది. అయితే అనూహ్యంగా ఈ మూవీ భారీ అంచనాల మధ్య విడుదలై ఫస్ట్ డే ఫస్ట్ షోతో డిజాస్టర్ అనిపించుకుంది. ఈ మూవీ ఫలితంతో ఒక్కసారిగా షాక్ కు గురైన విజయ్ దేవరకొండ అప్పటి నుంచి పెద్దగా ఈవెంట్ లలో కనిపించడం లేదు. సోషల్ మీడియాలోనూ యాక్టీవ్ గా కనిపించడం లేదు. ప్రస్తుతం శివ నిర్వాణ డైరెక్షన్ లో సమంతతో కలిసి 'ఖుషీ' మూవీ చేస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నఈ మూవీ షూటింగ్ సామ్ మయోసైటీస్ తో బాధపడుతూ ట్రీటమ్మెంట్ తీసుకుంటున్న కారణంగా గత కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తోంది.ఈ ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా? .. ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా? అని విజయ్ దేవరకొండ అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు. విజయ్ దేవరకొండ కూడా ఈ మూవీని పూర్తి చేసి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించాలని ప్లాన్ చేసుకుంటున్నాడు.ఇదిలా వుంటే తాజాగా క్రిస్మస్ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా విజయ్ దేవరకొండ షేర్ చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.2018 నుంచి విజయ్ దేవరకొండ 'దేవరసాంటా' పేరుతో క్రిస్మస్ సందర్భంగా అభిమానులని సర్ ప్రైజ్ చేస్తూ వస్తున్నాడు. ఈ ఏడాది కూడా క్రిస్మస్ కి అభిమానులకు సర్ ప్రైజ్ న్యూస్ ని షేర్ చేశాడు.

# ప్రభాస్ సలార్‌పై క్రేజీ రూమర్స్



ఈ మధ్య ప్రతీ క్రేజీ సీక్వెల్ పై రూమర్స్ వినిపిస్తున్నాయి. బ్లాక్ బస్టర్ హిట్ మూవీకి సీక్వెల్ గా తెరకెక్కిన సినిమాలు చాలా వరకు ఈ మధ్య పార్ట్ 1 కి మించి సీక్వెల్స్ బ్లాక్ బస్టర్ హిట్ లుగా నిలిచి బాక్సాఫీస్ వద్ద దేశ వ్యాప్తంగా ఊహకందని స్థాయిలో విజయాల్ని సొంతం చేసుకున్నాయి. దీంతో వీటిల్లో కొన్నింటికి సీక్వెల్స్ చేయాలని మేకర్స్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో పలు క్రేజీ హిట్ లకు మేకింగ్ లో వున్న ప్రాజెక్ట్ లకు కూడా సీక్వెల్స్ రానున్నాయంటూ ప్రచారం మొదలైంది.ఇందులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ సలార్ కూడా వుంటుందా ప్రాచరం జరుగుతోంది. ఈ ప్రచారానికి ఆజ్యం పోస్తూ రీసెంట్ గా మేకర్స్ సీక్వెల్స్ ని నిర్మించే ఆలోచనలో వున్నామంటూ ప్రకటించారు. అయితే ఈ ప్రకటనలో ఎక్కడా ఏ సినిమాకు సీక్వెల్ చేయబోతున్నాం?.. ఎప్పుడు మొదలు పెడతాం అనే విషయాల్ని హొంబలే ఫిలింస్ మేకర్ విజయ్ కిరగందూర్ వెల్లడించలేదు.కానీ నెట్టింట మాత్రం ప్రభాస్ నటిస్తున్న సలార్ విషయంలో క్రేజీ రూమర్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. గత కొంత కాలంగా ఈ మూవీకి సీక్వెల్ ని ప్రశాంత్ నీల్ చేస్తున్నాడని ఒకేసారి రెండు భాగాలకు సంబంధించిన షూటింగ్ జరుగుతోందని సైలెంట్ గా పార్ట్ 2 ని కూడా పూర్తి చేస్తున్నాడని బాహుబలి కేజీఎఫ్ 2 తరహాలో సలార్ పార్ట్ 1 పార్ట్ 2 లని బ్యాక్ టు బ్యాక్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడని ప్రచారం జరుగుతోంది.అయితే ఆ ప్రచారం కాస్తా తాజాగా మరీ హద్దులు దాటేసింది. ఒకటికి మించి సలార్ నుంచి సీక్వెల్స్ రానున్నాయని కేజీఎఫ్ మల్టీవర్స్ లో భాగంగా ఈ మూవీని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నాడని ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ కన్ఫ్యూజన్ కు గురవుతున్నారట. ప్రస్తుతం సలార్ సీక్వెల్స్ పై నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతోంది.

## శ్రీవల్లి ట్రోలర్స్ కి స్టఫ్ ఇచ్చేస్తోందా?



'పుష్ప'తో కన్నడ సోయగం రష్మిక మందన్న పాన్ ఇండియా వైడ్ గా పాపులారిటీని సొంతం చేసుకుని క్రేజీ హీరోయిన్ అనిపించుకుంటోంది. నేషనల్ క్రష్ గా కుర్ర హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న రష్మికని మాత్రం కన్నడ ప్రేక్షకులు ప్రతీ చిన్న విషయానికి టార్గెట్ చేస్తూ నెట్టింట రచ్చ చేస్తున్నారు. కన్నడ డైరెక్టర్ హీరో రక్షిత్ శెట్టితో ఎంగేజ్ మెంట్ ని రద్దు చేసుకున్న క్షణం నుంచి రష్మిక కన్నడ ప్రేక్షకులకు టార్గెట్ గా మారింది.సినిమా సినిమాకు మరో స్థాయికి చేరుకుంటూ స్టార్ డమ్ పాన్ ఇండియా వైడ్ గా సొంతం చేసుకుంటూ తన హవాని కొనసాగిస్తోంది. ఇదే ఏడాది బాలీవుడ్ కు పరిచయమైన రష్మిక బ్యాక్ టు బ్యాక్ అక్కడ మూడు క్రేజీ ప్రాజెక్ట్ లలో నటించింది. బ్యాడ్ లక్ ఏంటంటే రష్మిక నటించిన ప్రతీ హిందీ మూవీ థియేటర్లోకి రాకుండా డైరెక్ట్ గా ఓటీటీల్లోనే విడుదలవుతున్నాయి. ఇదిలా వుంటే 'కాంతార' రిలీజ్ టైమ్ లో ట్రోలర్స్ కి అడ్డంగా బుక్కైన రష్మిక ట్రోలింగ్ కు గురైంది.రిషబ్ శెట్టి నటించి రూపొందించిన 'కాంతార' మూవీపై రష్మిక ఇంత వరకు స్పందించడం లేదేంటని తనని టార్గెట్ చేస్తూ కన్నడ ప్రేక్షకులు ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. తనని కన్నడ ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేయాల్సిందేనని నెట్టింట జోరుగా ప్రచారం చేశారు.దీంతో 'కాంతార' వివాదంపై రష్మిక వివరణ ఇవ్వాల్సి వచ్చింది. తాను 'కాంతార' మూవీని ఆలస్యంగా చూశానని ఆ తరువాత మేకర్స్ కి మెసేజ్ కూడా చేశానని చెప్పుకొచ్చింది.


**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

PAY BACK TO SOCIETY — SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989